# కబీరు సందేశాలు

1



రచన :

బ్రహ్మర్షి

తటవర్తి వీరరాఘవరావు

# కబీరు సందేశాలు-I




రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



మొదటి ముద్రణ : డిశంబరు, 2025

ప్రతులు : 2,000

వెల : రూ. 70/-



పుస్తకముల కొరకు :-

**తటవర్తి వీరరాఘవరావు,**

తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.

సెల్ : 94901 71853, 9440309812

## తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 11) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 12) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 13) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 14) పంచకోశాలు | - | రూ.60/- |
| 15) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 16) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 17) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |

# కబీరు సందేశాలు-1

::1::

**"దానం చేయడం వల్ల ధనం ఏమీ తగ్గిపోదు. నదిలో నీరు ఎంత వాడినా ప్రవహిస్తూనే ఉంటుంది అందుచేత స్వయంగా దానం చేసి చూడు."**

ఈ సందేశం ద్వారా "కబీరు" మనం ఇతరులకి ఇచ్చే దానం గురించి, దానం చేస్తే వచ్చే గొప్ప లాభం ఏంటో చెబుతున్నారు. చాలామంది "దానం చేస్తే డబ్బు అయిపోతుంది" అనుకుంటారు. అది చాలా తప్పుడు అభిప్రాయం. పత్రిగారు కూడా మనకి "పంచింది పెంచబడుతుంది" అని చెప్పారు. నదిలో నీరు, బావిలో నీరు ఎంత తోడినా తగ్గిపోదు కదా?

బావి ఎండిపోతుందా? నది ఎండిపోతుందా? పైగా పెరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు లోకంలో అత్యంత ధనవంతులంతా కూడా గతంలో, గత జన్మలలో ఎంతో దానం చేసిన వాళ్ళే. చాలామంది "రాత్రి పగలు కష్టపడి ఓవర్ టైం చేస్తే డబ్బు బాగా సంపాదించవచ్చు" అనుకుంటారు. అలా రాత్రి పగలు అంతులేకుండా కష్టపడేవాళ్ళు ఎంతోమంది ఉన్నారు. వారంతా పెరిగిపోయారా? అంటే లేదు. కూలి పని చేసుకునే వాళ్ళని చూడండి. పుట్టినప్పటి నుంచి చచ్చేదాకా కష్టపడుతూనే ఉంటారు. కానీ వారి పరిస్థితి గొర్రెతోక బెత్తెడులానే వుంటుంది. అందుచేత "దానం చేస్తేనే పెరుగుతుంది, పంచితేనే పెంచబడుతుంది అని తెలుసుకోవాలి. సంపాదనకి తేలికైన మార్గం "దానం" చేయడం అనే విషయం చాలామందికి తెలియదు.

దానం చేసిన వాళ్ళు ఈ సృష్టిలో ధనవంతులు అయ్యే అర్హత సంపాదించుకుంటారు. వాళ్ళేమీ కష్టపడే అవసరం లేదు, పుట్టడమే కోటీశ్వరుల ఇళ్ళల్లో పుడతారు. పుట్టి పుట్టగానే అపర కోటీశ్వరులు అవుతారు. చూడండి వాళ్ళు ఎప్పుడు కష్టపడ్డారు? ఏం కష్టపడ్డారు? ఏం చేశారు? ఏమీ చేయలేదు! చాలామంది అలాంటి ఇంట్లో పుడితే ఎంత బాగుండు అనుకుంటారు. కానీ

ఎవరి అర్హతను బట్టి వారు పుడతారు.

ముకేశ్ అంబానీ రెండో అబ్బాయి ప్రీ వెడ్డింగ్ ఫంక్షన్‌కి వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు! పెద్ద పెద్ద ఫిలింస్టార్స్‌ని పిలిచారు, ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి ఫంక్షన్ చేశారు. ఒకవేళ ముఖేష్ అంబానికి మనవడు పుడితే పుట్టగానే అపర కోటీశ్వరుడు కదా? ఆ పిల్లాడికి తాత ఆస్తిలో షేర్ వచ్చేస్తుంది. ఆ బాబేమి కష్టపడే అవసరం లేదు. అలాంటి వారిని చూసి డబ్బులేని వారు "వాళ్ళు ఎంత అదృష్టవంతులో" అని అనుకుంటారు.

అదృష్టం అనే మాటకి అర్థం. "గత జన్మలలో వారు చేసుకున్న దాన ఫలితమే ఇప్పుడు అదృష్టంగా చెప్పుకుంటారు."

అప్పుడు చేసుకోకపోతే ఇప్పుడు అనుభవించలేరు. ఎంత ఎక్కువ దానం చేస్తే అంత ఎక్కువ ఫలితం పొందుతారు. లేదంటే ఎవరు ఎంత చేస్తే దానికి తగ్గ కుటుంబంలో జన్మిస్తారు. ఏమీ చేయలేదనుకోండి? ఏమీ లేని వారికి పుడతారు. పుట్టిన తర్వాత ఏడుస్తారు. ఉన్నప్పుడు ఇవ్వొచ్చు కదా? కానీ "ఇస్తే అయిపోతుందని" అనుకుంటారు. కబీరు గారు "నువ్వు దానం చేసినంత మాత్రాన నీ డబ్బు ఏమీ తరగదు. నదిలో నీరు ఎంత వాడినా ఆ నది ప్రవహిస్తూనే ఉంటుంది" అనే ఆయన సందేశం అర్థమైతే ఉన్నదాంట్లో కొంత అయినా దానం చేయడానికి ప్రయత్నిస్తారు.

చాలామంది డబ్బు సంపాదిస్తేనే సంపాదన అనుకుంటారు. రాత్రిపగలు కష్టపడి సంపాదిస్తేనే సంపాదన అనుకుంటారు. కానీ "దానం చేసినా సంపాదనే" అని గుర్తుపెట్టుకోండి. వ్యాపారం చేసో, ఉద్యోగం చేసో, ఏదో చేసి సంపాదించేది "కనిపించే సంపాదన" కానీ దానం అన్నది "కనిపించని సంపాదన." కనిపించే సంపాదన ఎప్పుడైనా పోయే ఆస్కారం ఉంది. కానీ కనిపించని సంపాదన "కూడా వస్తుంది" చెక్కు చెదరదు.

కనిపించే సంపాదన దుఃఖాన్ని పెంచుతుంది, కానీ కనిపించని

సంపాదన దుఃఖాన్ని తగ్గించడమే కాదు భవిష్యత్తులో భోగాన్ని కల్పిస్తుంది. కనిపించే సంపాదన కోల్పోయినవారు చాలామంది ఉన్నారు, అది సంపాదించి నప్పుడు బాగానే ఉంటుంది కానీ అది కోల్పోయినప్పుడు ఎంత ఏడుస్తారో! నేను సంపాదించింది పోయింది అనుకోరు. "నాది పోయింది" అనుకుంటారు. ఎంత బాధ పడతారో! డబ్బు ఎక్కువగా ఉంటే ఇంట్లో వాళ్ళ ఒత్తిడి కూడా ఎక్కువ అవుతుంది. పిల్లలు, వారసులు "అంతా ఉంచుకున్నావు, మాకేమీ ఇవ్వలేదు" అంటారు. కొడుకులు, పిల్లలు కూడా శత్రువులు అయిపోతారు. అందుచేత దానం అన్నది కనిపించని సంపాదన అని తెలుసుకోండి.

నిస్సందేహంగా చేసింది వృథా కాదు, పదింతలై తిరిగి వస్తుంది. అందుకే నేను "ఉన్నంతలో కొంత ఇవ్వండి" అంటాను. ఉన్నదంతా ఊడ్చి ఇవ్వనవసరం లేదు. వృథాగా ఖర్చు పెట్టే దానిని ఇవ్వండి, లగ్జరీ చేసే దానిని ఇవ్వండి. నాకు కూడా అదే అలవాటు అయ్యింది. నాకు ఇచ్చినవి మళ్ళీ లేని వాళ్ళకి పంచుతూనే ఉంటాను. నేను పత్రిగారిని గమనించాను.. ఆయనకి చాలామంది ఇస్తారు కానీ ఆయన దగ్గరేమీ వుంచుకోరు. ఆయనకి ఇలా ఇవ్వగానే అలా ఇచ్చేస్తూంటారు. ఆయన దగ్గరికి ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. ఆయన **"పంచితే పెంచబడుతుంది; దాచుకుంటే దోచుకోబడుతుంది"** అని చెప్పేవారు.

**"ఎవరైనా చనిపోయాక ధనం ఇనప పెట్టెలో ఉండిపోతుందట. భార్య గడప దాకా వస్తుందట, బంధువులు స్మశానం దాక వస్తారట కానీ చేసుకున్న దానం, కర్మల ఫలితమే కూడా వస్తుందని"** అంటారు. కూడా రావాలి అంటే ఉన్నప్పుడు పెట్టెలో దాయడం కాదు ఇవ్వాలి. పెట్టెలో దాచేవారు నష్టపోతారు, దానం చేసిన వారు లాభం పొందుతారు. బుద్ధి బాగా వికసించిన వారు ఇవ్వకుండా ఉండలేరు, బుద్ధి వికసించక పోతే ఇవ్వాలనుకున్నా ఇవ్వలేరు.

**"వసంత రుతువు అడగగానే చెట్లన్నీ తమ ఆకులు అన్నింటినీ**

**ఇచ్చేస్తాయి. తొందరలోనే వాటి మీద కొత్త కొత్త ఆకులు వస్తాయి. అందుచేత ఇచ్చింది ఎప్పుడు నిష్ఫలం కాదు."** అద్భుతమైన ఈ ఉపమానం ద్వారా ఎందుకు దానం ఇవ్వాలి? అనే విషయం కబీరుగారు తెలియజేశారు.

వసంత రుతువు అడగగానే చెట్లన్నీ తమ ఆకులన్నీ ఇచ్చేస్తాయట. అది బోడి అవుతుంది, కానీ అతి తొందరలోనే మళ్లీ కొత్త ఆకులు చిగురించి చెట్టు నవనవలాడుతూ ఉంటుంది. చెట్లు ఎండిపోయినా, ఆకులన్నీ ఇచ్చినా మరలా క్రొత్త ఆకులు వస్తాయి. పెద్దలు ఇలాంటి ఉపమానాలు ఊరికే చెప్పరు. వాటిలో ఉన్న సారాన్ని మనమే గ్రహించి మన జీవితాన్ని మనమే సరి చేసుకోవాలి. అలా వారు చెపిక్పనవి వాటిని అనుసరించకుండా "నా బ్రతుకు ఇలా అయిపోయిందే!" అని ఏడిస్తే ఎవరేమి చేయగలరు? **"ఏది చేసుకుంటారో అదే అనుభవిస్తారు. ఏది ఇస్తారో అదే వస్తుంది, ఏమీ ఇవ్వకపోతే ఏదీ రాదు".** ఎవరిని నిందిస్తారు? పెద్దలు చెప్పిన దానిని నిర్లక్ష్యం చేసి "నాకు నచ్చినట్లు చేస్తాను" అంటే ఎలా?

ధనాన్ని అవసరాలకి వాడుకుని మీరు వృధా చేసే, లగ్జరీ కి వాడే ధనాన్ని "లోకకళ్యాణానికి" ఉపయోగించండి. మీ పనులు ఆగవు, దానితో పాటు ఎంతో పుణ్యం సంపాదించుకుంటారు. నాకు చిన్నప్పటి నుంచి అదే అలవాటు. ఫంక్షన్స్, పార్టీలు పెద్దగా నచ్చేవి కావు, అవి గొప్పల కోసం చేసేవి కానీ వాటి వల్ల ఏమి ప్రయోజనం లేదు. అందుకే నేను అన్ని ఫంక్షన్స్ సింపుల్ గా చేసేవాడిని. డబ్బుని గ్రాండ్ గా ఫంక్షన్స్‌కి, పార్టీలకి ఉపయోగించే బదులు వాటిని లోక కళ్యాణానికి ఉపయోగిస్తే, ఆ ఫలితం మీ కూడా వస్తుందని అనుకునే వాడిని. నాకు చిన్నప్పటినుంచి ఉన్న వాళ్లకి పెట్టడం కంటే లేని వాళ్ళకి పెట్టడమే ఇష్టం.

మీరు కూడా "ఉన్నంతలో తగ్గించుకొని లోక కళ్యాణానికి ఖర్చు పెట్టండి, వృధా చేయొద్దు, వ్యర్ధంగా ఖర్చు పెట్టవద్దు, లగ్జరీస్‌కి పోవద్దు,

గొప్పలకి పోవద్దు" అని చెప్తున్నాను. లోక కళ్యాణానికి ఖర్చు పెట్టేవారు భవిష్యత్తులో చాలా అదృష్టవంతులు అవుతారు. అందుచేత ఎవరైనా గొప్పపని చేస్తుంటే అది ఇప్పటిది కాదు పూర్వజన్మ సుకృతము అని అంటారు. 'సు' అంటే "మంచి", 'కృతము' అంటే "పని." పూర్వ జన్మలో చేసిన మంచి పనే ఇప్పుడు కలిసి వచ్చి గొప్పవారు అయ్యారు.

నేను చెప్పేది మీ జీవితం ఇప్పుడు బాగుండటం కాదు, **"భవిష్యత్తు జీవితం బాగుండాలి."** మహానుభావులు చెప్పినవి మనం చాలా జాగ్రత్తగా ఆలోచించి ఆచరిస్తే ఎంతో గొప్పగా వుంటాము. కేవలం మనమే కాదు మన కుటుంబం కూడా బాగా ఉంటుంది, మీరు చేసే మంచి పనులన్నీ వారికి రక్షగా నిలుస్తాయి.

**"పడవలో నీరు నిండినప్పుడు, ఇంటిలో ధనం ఎక్కువ ఉన్నప్పుడు వెంటనే దాన్ని రెండు చేతులతో బయట పారబోయాలి. ఇదే బుద్ధిమంతుల పని"** అని కబీరు అన్నారు. పడవ చిల్లు పడితే ఎలా మునిగిపోతుందో, ఇంట్లో ధనం పెరిగినప్పుడు అలా ఉంచితే వారి జీవితం కూడా అంతే. అందుచేత **"ఉన్నదాంట్లో కొంత దానం చేయగలిగినవారు గొప్పవారు"** అని కబీరు సందేశం యొక్క అర్థం.

అలా దానం చేయగలిగే స్థితికి రావాలి అంటే 1) "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేయాలి. 2) సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి.

ఈ రెండు చేసినప్పుడు మనస్సు శుద్ధి అవుతుంది, తద్వారా బుద్ధి వికసిస్తుంది. బుద్ధి వికసించినవారికి ఎవరూ చెప్పనవసరం లేదు. వారికే తెలుస్తుంది. గుర్తు వుంచుకోండి "డబ్బు ఉన్నవారు గొప్పవారు కాదు, సుఖ శాంతులతో జీవించేవారే గొప్పవారు". కబీరు లాంటి యోగేశ్వరుల బోధలు ఆచరణలో పెట్టిన వారికే సుఖశాంతులు ఉంటాయి.

::2::

**“వజ్రాలు రాశులుగా లభించవు, హంసలు కూడా బారులుగా ఉండవు, సింహాలు కూడా గుంపులుగా ఉండవు. అలాగే సాధు పురుషులు అంటే జ్ఞానులు కూడా గుంపులుగా తిరగరు.”**

వజ్రాలు రాశులుగా లభించవు, రాశులుగా ఉండేవి విలువ లేని గులకరాళ్ళు. కానీ విలువైనవి, విలువ కట్టలేనివి ఎక్కడో ఒకటి, అర దొరుకుతాయి. హంసలు కూడా బార్లు కట్టి వెళ్ళవు. బాతులు, మేకలు, కాకులు వెళ్తాయి. అలాగే ఆవులు, దున్నలు అన్ని గుంపులుగా ఉంటాయి కానీ సింహాలు ఉండవు. వీటి మాదిరిగానే “సాధు పురుషులు” అంటే “జ్ఞానులు” కూడా గుంపులు గుంపులుగా ఉండరు. ఈ విషయం అర్థం అయితే ధ్యానంలోకి అందరూ ఎందుకు రారో అర్థమవుతుంది.

లోకంలో కోట్ల మంది జనాభా ఉన్నారు కానీ “జ్ఞానం” కోసం ధ్యానంలోకి వచ్చిన వాళ్ళు చాలా స్వల్పమే. వజ్రాలు గుట్టలు గుట్టలుగా వుంటాయా? జ్ఞానకాంక్ష ఉన్నవాళ్ళు గుంపులు, గుంపులుగా ఉంటారా? ఉండరు. ధ్యానంలోకి రావాలంటే 300 జన్మలు దాటి ఉండాలి, కానీ జ్ఞానం కోసం రావాలి అంటే 350 జన్మలు దాటితే గానీ రాలేరు. కోట్లాదిమందిలో “ఒక్క శాతం కూడా కాదు, “0.1% మాత్రమే” అంటారు.

నేను మీకు డబ్బు ఉందా? లేదా? ఏ కులము, ఏ మతము ఇవేమీ చూడను. కేవలం మీ జ్ఞానాన్నే చూస్తాను. **“పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది”** అంటారు. అలాగే మిమ్మల్ని చూడగానే మీరు ఎవరో అర్థమవుతుంది. “నేను ఈ శరీరాన్ని కాదు ఆత్మని” అనుకుంటే మీ ఒరిజినాలిటీ బయటకు వస్తుంది. నేను పురుషుడిని అనుకుంటే మీలో అహంకారం బయలుదేరుతుంది, “నేను ఆత్మని” అనుకుంటే మీలో జ్ఞాన శక్తి పెరుగుతుంది.

ఈ ఆధ్యాత్మిక మార్గంలో, జ్ఞాన మార్గంలో, ధ్యాన మార్గంలో

ఎటువంటి టాలెంట్ ప్రదర్శించగలుగుతారో ప్రదర్శించండి.  చేసే పనులన్నీ లోక కల్యాణకరంగా ఉండాలి,  లోక కళ్యాణం కోసమే అన్నట్టుగా ఉండాలి. అప్పుడు మీ నైపుణ్యానికి అదనంగా ప్రకృతి యొక్క సహకారం మీకు లభిస్తుంది. శ్రవణం, మననం, ఆచరణ వల్ల ఊహించని మార్పులు మీలో వస్తాయి, అందరూ ఆశ్చర్యపోయేంత మార్పులు మీలో వస్తాయి.

పత్రిగారు "ధ్యానం అందరికీ చెప్పండి" అంటారు కానీ వినని వారిని వదిలేయండి అంటారు. మనం చెప్పేది వారికి అర్థమయ్యేటట్టుగా ఉండాలి, సత్యం చెప్పాలి. **"బెల్లాన్ని చీమల దగ్గరికి తీసుకెళ్ళనవసరంలేదు, బెల్లం దగ్గరకు చీమలు వచ్చినట్టు జ్ఞానకాంక్ష ఉన్నవారు ధ్యానం దగ్గరకు వస్తారు".**  మీరు జ్ఞానం పెంచుకున్నప్పుడు ఎక్కడెక్కడివారో మీ జ్ఞానాన్ని అందుకోవడానికి మీ దగ్గరికి వస్తారు,  ఇదే నేను పత్రిగారి దగ్గర గమనించాను.

**"చీమకు తీపి కావాలి; మానవులకి జ్ఞానం కావాలి".** జ్ఞానకాంక్ష ఉన్న వారిని రమ్మని పిలిచే అవసరం లేదు. వాళ్ళంతట వాళ్ళు ఆ జ్ఞానమందే చోటుకి వెళతారు. నేను వెళ్తున్నాను కానీ ఎవరూ రావట్లేదని అంటున్నారంటే "మీ దగ్గర అంత జ్ఞానం లేదు" అని అర్థం.  మీరు **"జ్ఞాన కాంక్ష ఉన్న వారిని ఆకర్షించాలి అంటే మీరు జ్ఞానం పెంచుకోవాలి".**

**"లోకంలో ఒకరు చేయగలిగిన పని ఎవరైనా చేయగలుగుతారు"** అని పత్రిగారు చెప్పేవారు. ఒక రమణ మహర్షికి, ఒక పత్రిగారికి, ఒక వివేకానందకి సాధ్యమైంది.  మిగిలిన వారికి ఎందుకు సాధ్యం కాదు? వారికి, మీకు ఏమైనా తేడా కనిపిస్తుందా? అంటే ఏమీ ఉండదు. వారికి ఉన్నవే మనకి ఉన్నాయి కానీ వాటిని వారు ఉపయోగించే తీరు వేరు.  మనకి ఉన్న మమకారాలు వాళ్ళకి లేవు, వారు జ్ఞానం పెంచుకున్నారు.  బెడ్డ(మట్టి) ముక్క బెల్లం ముక్క అవ్వాలి అంటే అజ్ఞాని జ్ఞాని అవ్వాలి, యోగులు చెప్పినటువంటి బోధలు తూ.చ. తప్పకుండా పాటించాలి, వినడం, వ్రాసుకోవడం వదిలేయడం

కాదు.

కబీరు మనకి **"రాళ్ళ గుట్టలో ఒకరిగా ఉండొద్దు; వజ్రాలలో ఒకరిగా ఉండాలి"** అని సందేశం ఇస్తున్నారు. నువ్వు **"కాకుల గుంపులాగా ఉండకు, హంసలా ఉండు, అడవి దున్నలు, జింకల గుంపులుగా ఉండవద్దు. సింహంలా ఉండు".** అన్నారు. ఎదురుగుండా వెయ్యి దున్నలు వస్తున్నా సరే సింహం భయపడదు. కానీ జింకలు వెయ్యి ఉన్నా సరే ఒక్కసారి సింహం గాండ్రించిందంటే ఆ జింకలు, దున్నలన్నీ కకావికలం అయిపోతాయి. అది సింహం యొక్క గొప్పతనం. కబీర్ యొక్క ఈ ఉపమానానికి మరొక ఉపమానానికి అవినాభావ సంబంధం ఉంది.

**"మానస సరోవరంలో హంస, కొంగలు ఒకేలా సంచరిస్తూ ఉంటాయి. హంస ముత్యాలు ఏరుకుంటే, కొంగ చేపలని ఏరుకుంటుంది".** అలాగే లోకంలో అజ్ఞానులు ఉంటారు, జ్ఞానులు ఉంటారు. **"అజ్ఞాని ధనం వెనకాల పడి ధనాన్ని సంపాదించుకుంటూ ఉంటే జ్ఞాని జ్ఞానం వెనకాల పడతాడు, జ్ఞానాన్నే సంపాదించుకుంటాడు."**

కబీరు యొక్క ఈ సందేశాలు అర్థం చేసుకోవాలి? ఎంతో మార్పు తెచ్చుకోవాలి? కబీరు మనకి అర్థమయ్యే రీతిలో, ఉపమానాలతో చెప్పడం జరిగింది. గొప్ప వారి సందేశాలు ఉపమానం లేకుండా ఉండవు. నేను ఇదే పత్రిగారి దగ్గర కూడా గమనించాను. నేను కూడా రియల్ లైఫ్ కి దగ్గరగా ఉండే సంఘటనలని ఉదహరించి చెప్పడానికి ప్రయత్నిస్తాను.

పత్రిగారు సినిమాలు చూడకపోతే వేస్ట్ అంటారు కానీ పత్రిగారు సినిమాలు చూసేది అందులో ఏదో "ఒక సందేశాన్ని గ్రహించడానికి." మీరు సినిమాని చూసేది వినోదం కోసం. అదే ఆయనకి, మీకు ఉన్న తేడా, కొంగకి, హంసకి ఉన్న తేడా. మీరు సినిమాలో లీనం అయిపోతారు, అది ఒక స్క్రీన్ అన్న విషయం కూడా మర్చిపోతారు, ఏడ్చేస్తారు. అది కేవలం స్క్రీన్ నిజం కాదు. నేను కూడా అన్నీ తెలుసుకుంటాను, అన్ని ఫాలో అవుతాను

కానీ అవసరమున్నవి పట్టుకొని అవసరం లేనివి వదిలేస్తాను.

అందుచేత గుర్తుపెట్టుకోండి పత్రిగారి లాంటి వాళ్ళని మనం అనుసరించాలి. వారి చర్యలు ఎలా ఉన్నాయి? వారి మాటలు ఎలా ఉన్నాయి? వారి సందేశాలు ఎలా ఉన్నాయి? వారి ఉపన్యాసాలు ఎలా ఉన్నాయి? అందులో నుంచి గ్రహించి జ్ఞానాన్ని పెంచుకుంటూ మీరు కూడా ఎందరికో ఆదర్శంగా నిలవాలి. నేను చెప్పేది ఒక్కటే **"మీరు లోక కళ్యాణానికి ఎంత కృషి చేస్తే ప్రకృతి యొక్క సహకారం మీకు అంత లభిస్తుంది."**

మీరు కృషి చేసినా ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తిస్తే ప్రకృతి సహకారం మీకు లభించదు, ఎదగరు. మీరు ఎదుగుతున్నాం అనుకుంటారు కానీ "పతనమవుతారు." పెద్దలు మనకు అంతులేని జ్ఞానాన్ని ఇచ్చారు. దానిని మనం నిజ జీవితంలో అన్వయించుకుంటూ మనల్ని మనం జ్ఞానపరంగా పెంచుకుంటూ ఉండాలి. ప్రతి ఒక్కరూ ఒక బెల్లం ముక్కలా, హంసలా తయారు కావాలి, కాకిలా కాదు హంసలా బ్రతకాలి. కబీర్ ఈ ఉపమానం చెప్పారంటే మనల్ని కూడా అలా తయారవ్వమనే.

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు. Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

::3::

**“చెడు పనులు చేసి సుఖాన్ని కోరుకుంటే అది ఎలా వస్తుంది? మర్రి చెట్టు విత్తనం విత్తితే మామిడి పండ్లు ఎలా లభిస్తాయి?”**

అంటే దీని అర్థం **“మీరు ఎలాంటి కర్మ చేసుకుంటే అలాంటి ఫలితం అనుభవించాల్సి వస్తుంది.”** ఇప్పుడు మీ జీవితంలో కష్టాలున్నాయి అంటే అది మీరు గతంలో చేసుకున్న కర్మ యొక్క ఫలితమే, అంతకంటే ఏం లేదు. ఒకవేళ మీరు భోగం అనుభవిస్తున్నా అది కూడా మీరు గతంలో చేసుకున్న కర్మ ఫలితమే. **“ఏది చేస్తే అదే వస్తుంది, ఎలాంటిది చేస్తే అలాంటి ఫలితమే వస్తుంది, ఎంత చేస్తే అంతే వస్తుంది”.** అందుచేత కర్మలు చేసేటప్పుడే ఆలోచించుకోవాలి.

పత్రిగారు **“మీరు చేసే చేతలే కాదు, నోటి నుండి వెలువడే మాటలు కూడా కర్మ కిందకే వస్తాయి”** అని చెప్తారు. చాలామంది మాట మీద దృష్టి పెట్టరు, ఎలా పడితే అలా మాట్లాడేస్తారు. కానీ మాట కూడా కర్మ కిందే లెక్కించబడుతుంది. అందుకే పత్రిగారు “నీ నోటి మాటే నీ నుదుటి మీద వ్రాత” అన్నారు. అంటే మీరు అనుభవించాల్సినవన్నీ మీ నుదుటి మీద వ్రాయబడతాయి అంటారు. అందుచేత మీ మాట కూడా అనుభవించాల్సిందే. ఇది అర్థం అయితే ఇప్పుడు మీరు అనుభవిస్తున్న దానికి బాధపడరు. మీ భవిష్యత్తుని తీర్చి దిద్దుకుంటారు. తెలివైనవారు చేసే పని ఇదే.

మీరు మీ భవిష్యత్తుని ఎలా కావాలంటే అలా తీర్చిదిద్దుకోవచ్చు, మీరు అనుకున్నట్టుగా మీ భవిష్యత్తు మార్చుకోవచ్చు. కానీ మీరు జరిగిపోయిన దానిని ఏం చేయలేరు. చేసిన కర్మ కొన్నాళ్ళు ఓపిక పడితే ఆ కర్మ అయిపోతుంది. అందుచేత తెలుసుకోండి ప్రస్తుతం చేసేదే భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది, అందుచేత ప్రస్తుతం చేసే దానిపైన దృష్టి పెట్టాలి. మీ భవిష్యత్తు ఎలా ఉండాలనుకుంటారో ఆ రకమైన పనులు ఇప్పుడు చేయాలి. మీరు హింస వద్దనుకుంటే ఏ జీవిని, ఏ ప్రాణిని హింసించకండి. మీ

భవిష్యత్తులో ఆనందంగా జీవించాలి అనుకుంటే అన్నిటినీ, అందరినీ ఆనందంగా జీవించనివ్వండి.

ఈ విషయాన్నే కబీరు చెప్తున్నారు **"చెడు పనులు చేసి సుఖాన్ని కోరుకుంటే ఎలా వస్తుంది?"** మీరు భవిష్యత్తులో ధనవంతులు కావాలనుకుంటే అవ్వచ్చు కానీ ఇప్పుడు మీకున్న దాంట్లో మీరు ఎంతో కొంత ధనాన్ని దానం చేయాలి. దాని ఫలితంగా భవిష్యత్తులో మీరు చేసే పనుల్లో కానీ, వ్యాపారంలో కానీ, వృత్తుల్లో కానీ ఏదో రకంగా అనుకోకుండా కలిసి వస్తుంది, ధనం పెరుగుతుంది. మీరు జ్ఞానం పెరగాలనుకుంటే జ్ఞానాన్ని పంచండి.

కబీర్ యొక్క ఈ సందేశంతో పాటు ఆయన ఇంకొక సందేశం కూడా చెప్పారు, ఈ రెండు సందేశాలకి సంబంధం ఉంది. ఆ సందేశం ఏమిటంటే? **"చేసిన కర్మ ఎప్పుడు నిష్ఫలం కాదు, సప్త సముద్రాలు అడ్డుగా ఉన్నప్పటికీ సమయం వచ్చినప్పుడు ఆ ఫలితం అంది తీరుతుంది"** అన్నారు.

ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం "సమయం వచ్చినప్పుడు" అనే మాట ఎందుకంటే ప్రతి దానికి సమయం అంటూ ఉంటుంది. **"మీరు చేసిన ప్రతీ కర్మకి సమయ సందర్భానుసారంగా ఫలితం వచ్చి తీరుతుంది"** అని పత్రిగారు అన్నారు, కబీరు కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఉదాహరణకి మీరు ఇక్కడ దానాలు చేసి తర్వాత ఎందుకో ఏడు సముద్రాలు దాటి అమెరికాకు వెళ్ళిపోయారు. మీరు చేసిన దానాలకి ఫలితం సమయం వచ్చేసరికి అమెరికాలో వున్నా కలిసి వస్తుంది, చేసింది నిష్ఫలం కాదు. చాలామంది వస్తుందో? రాదో? అని సందేహిస్తుంటారు, కానీ ప్రకృతిలో ఏది నిష్ప్రయోజనం కాదు.

మీరు ఏది ఇస్తున్నా, ఏది చేస్తున్నా ప్రకృతి గమనిస్తూ ఉంటుంది. మీరు పబ్లిసిటీ చేసుకునే అవసరం లేదు. చాలామంది "పబ్లిసిటీ చేస్తేనే అందరికి తెలుస్తుంది" అనుకుంటారు, కానీ అదేం లేదు. మీరు చీకట్లో ఇచ్చినా, ఎవరికీ తెలియకుండా ఇచ్చినా, పైన రికార్డ్ చేయబడుతుంది. రికార్డ్ అయిన ప్రతీ

దానికి సమయం వచ్చినప్పుడు ఫలితం వస్తుంది. ఒకవేళ మీరు తెలివిగా ఎవరూ చూడట్లేదని మాయ మాటలు చెప్పి డబ్బు వసూలు చేశారనుకోండి, చేసిన వెధవ పనికి ఫలితం సమయం వచ్చినప్పుడు వస్తుంది, అంతే ఏదోరకంగా పోతుంది. ఎందుకంటే అన్నీ చూడబడుతున్నాయి, అన్నీ రికార్డు చేయ బడుతున్నాయి.

నేను పత్రిగారు పరిచయం అయిన తర్వాత ధనవంతుడిని అవ్వాలనే కోరిక వదిలేసాను. "నేను ఆత్మని" అని తెలిశాక "నేను జ్ఞానవంతుడిని అవ్వాలి" అనే కోరిక కలిగింది. సృష్టిలో ఏదైనా సరే ఇస్తేనేగా వచ్చేది? ఇవ్వకపోతే రాదు. నేను భవిష్యత్తులో జ్ఞానవంతుణ్ణి అవ్వాలంటే నేను ఇప్పుడు అందరికీ జ్ఞానాన్ని పంచాలి. పంచాలంటే నా దగ్గర ఉండాలి కదా? అందుకే ముందు జ్ఞానాన్ని సంపాదించుకుంటే తర్వాత పంచవచ్చని అనుకున్నాను. పత్రి గారు ఒక ఐడియా చెప్పారు. మీరు ఎంత సంపాదించుకుంటే అంతే ఇవ్వండి, మళ్ళీ సంపాదించుకుంటే మళ్ళీ ఇవ్వండి అన్నారు. జ్ఞానం సంపాదించాలన్న, ధనం సంపాదించాలన్న "ఇస్తూ ఉంటే మీకు తెలియకుండానే పెరుగుతుంది" అని కూడా అన్నారు.

కబీరు ఎంత స్పష్టంగా చెప్పారో **"మర్రి చెట్టు విత్తనం వేసి మామిడి పండు కావాలంటే వస్తుందా?"** ఎలా వస్తుంది? వేసిన విత్తనం ఒకటి, కోరుకునేది ఒకటి! మామిడిపండు కోరుకుంటే మామిడిపండు విత్తనం వేయాలి. మీరు ధనాన్ని కోరుకుంటే ధనం పంచండి, జ్ఞానాన్ని కోరుకుంటే జ్ఞానాన్ని పంచండి. ఆనందం కావాలంటే అందరిని ఆనందంగా ఉంచే ప్రయత్నం చేయండి, మీకు శాంతిగా ఉండాలనుకుంటే మీ చుట్టూ ఉన్న వారందరినీ శాంతిగా ఉండనివ్వండి, ఏ జీవిని అశాంతికి గురి చేయకండి. ఇదే జీవిత రహస్యం. "ఏది ఇస్తే అదే వస్తుంది" మరచిపోకండి.

అందుకే పెద్దలు **"నువ్వు ఏది కావాలనుకుంటావో అది ఇవ్వడానికి ప్రయత్నించు. నువ్వు ఏది వద్దనుకుంటావో అది ఇతరులకి ఇవ్వకు"** అని

అంటారు. పెద్దలు బోధించినవి పెడచెవిన పెడితే నష్టపోయేది మీరే! వాటిని అర్థం చేసుకొని ఆచరణలో పెడితే మీరే లాభం పొందుతారు. పెద్దలు మీరు చేయవలసినవి, చేయకూడనివి చెబుతారు. ఎలా జీవించాలో, ఎలా జీవించ కూడదో చెబుతారు.

చాలామందికి ఇవ్వాలని వుంటుంది కానీ ఇవ్వలేరు, చెయ్యాలని వుంటుంది కానీ చెయ్యలేరు. దానికి ముఖ్యకారణం వారి మనస్సు తమో గుణంలో, రజోగుణంలో ఉండటం. మీలో తమోగుణం, రజోగుణం పోయిందనుకోండి "వద్దన్నా ఇస్తారు", ఇవ్వకుండా ఉండలేరు. ఎంతో కొంత ఇస్తారు.

వంద రూపాయలు ఉంటే రూపాయి అయినా ఇస్తారు. వెయ్యి రూపాయలు ఉంటే పది రూపాయలైనా ఇస్తారు. కానీ తమోగుణ లక్షణాలు, రజోగుణ లక్షణాలు ఉంటే ఇవ్వరు. ఒకవేళ మీకు "ఇవ్వాలి" అని ఉన్నా ఇవ్వలేక పోతున్నారంటే మీలో తమో, రజో గుణాలు ఇంకా ఉన్నాయని అర్థం చేసుకోండి. ఈ గుణాలు ఉన్నవారు తీసుకోవడానికి ఇష్టపడతారు కానీ ఇవ్వడానికి ఇష్టపడరు, అది వారి గుణ దోషం.

ఎలాంటి వారైనా సరే తమో, రజో గుణాల నుంచి బయటపడితే ఇవ్వకుండా ఉండలేరు. మరి ఈ రెండు గుణాల నుంచి ఎలా బయటపడటం? ఈ గుణాల నుంచి బయటపడాలంటే రెండు పనులు చేయాలి 1) 'శ్వాస మీద ధ్యాస' ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి. 2) సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి. ఆహారం విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా స్ట్రిక్ట్ గా పాటించాలి. చాలామంది ఆహారం విషయంలోనే దెబ్బ తింటున్నారు. ఆహార నియమాలు పాటిస్తే మీలో గొప్ప మార్పు వస్తుంది. దానివల్ల మీ ప్రవర్తన కూడా మారుతుంది, ప్రవర్తన మారడం వల్ల మీ జీవితంలో ఫలితాలు మారిపోతాయి.

::4::

**"చేయాల్సింది అంతా చేసి దేవుళ్ళకి మొక్కితే ఉపయోగమేమిటి? పొలంలో విత్తనాలే చల్లకపోతే కర్మఫలం ఎలా వస్తుంది?" అన్నారు.**

చేయాల్సింది చేస్తేనేగా పొందవలసింది పొందుతాము. చేయడానికి ఇష్టం ఉండదు కానీ ఫలితం రావాలి. దేవుడికి మొక్కాలి అంటే మొక్కేస్తారు, కొబ్బరికాయ కొట్టమంటే కొట్టేస్తారు, నైవేద్యం అలా చూపించి ఇలా తినేయమంటే తినేస్తారు, కానీ "నువ్వు దేవుడికి మొక్కినా ప్రయోజనం లేదు" అని కబీర్ స్పష్టంగా తెలియజేశారు. నువ్వు దృష్టి పెట్టి చేయవలసింది చెయ్యి. చేయవలసింది నువ్వు చెయ్యాలి అంటే నీ గుణం మారాలి. నీ గుణం మారాలి అంటే తీవ్రమైన "శ్వాస మీద ధ్యాస" ధ్యాన సాధన చెయ్యాలి. సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి. ఇదే ఏ సమస్యకైనా పరిష్కారం.

మీరు ఇతరులకు "ధ్యానం చేయండి; లాభాలు వస్తాయి" అని చెప్తే వినరు. కానీ ధ్యానం చేసిన మీ ప్రవర్తనలో వచ్చిన మార్పు గనుక వారు చూస్తే వారిలో కూడా కచ్చితంగా మార్పు వస్తుంది. మీ ప్రవర్తన వారిని ఆశ్చర్యానికి గురి చేయాలి. అందుచేత మహానుభావులు వారి జీవితాన్ని కాసి, వడబోసి వారి అనుభవాలన్నీ మనకి అందిస్తున్నారు. అందుచేత స్త్రీ అయినా సరే, పురుషుడైనా సరే మీరు ఏ సమస్యల్లో ఉన్నా, మీ జీవితం గురించి బాధపడవలసిన అవసరం లేదు, మీ ఈ జీవితాన్ని మార్చుకునే అవకాశం వుంది.

"సృష్టిలో చేసింది ఏదీ నిష్ఫలం కాదు." సృష్టి ఎంత గొప్పదంటే? మీరు ఏది చేసినా అది ఆటోమేటిక్‌గా సృష్టిలో రికార్డు అయిపోతుంది. మీరు చీకటి గుహలో చేసినా రికార్డు అవుతుంది. అందుచేత "అంతా మీ చేతిలోనే ఉంది, మీరు ఎలా కావాలంటే అలా మీ జీవితాన్ని మార్చుకోవచ్చు.

ముందు మీరు చేయవలసింది మీ మనస్సుని శుద్ధి చేసుకోవాలి, మీ చెడు గుణాలని మార్చుకోవాలి, బుద్ధి వికసింపచేసుకోవాలి. అప్పుడు ఆ

బుద్ధే మిమ్మల్ని సరియైన మార్గంలో నడిపిస్తుంది. మీ మనస్సు మీద ఆధార పడకండి, బుద్ధి మీద ఆధారపడండి. మనస్సు మిమ్మల్ని ఎప్పుడూ తప్పుడు మార్గంలోనే నడిపిస్తుంది. కానీ బుద్ధి మిమ్మల్ని సరైన మార్గంలోనే నడిపిస్తుంది. మీరు చేసే ధ్యాన సాధన వృధా కాదు. లోకంలో ఉన్న వాటి గురించి ఆలోచించడం కాదు, కారణం ఉన్నవన్నీ తాత్కాలికం. "కూడా వచ్చే వాటి" గురించి ఆలోచించాలి.

కూడా వచ్చే వాటిల్లో "కర్మలు" ఒకటి. ఆ కర్మలు ఎలా ఉండాలో మీరు నిర్ణయించుకోవాలి. నేను 20 సంవత్సరాల నుంచి గ్రహించింది ఒక్కటే. "జ్ఞానం ఉంటే అన్నీ ఉన్నట్టే" ఇదే నేను పత్రిగారి దగ్గర గమనించింది. ఆయన ఎప్పుడైతే జ్ఞానాన్ని పంచడం మొదలు పెట్టారో ఆయన జీవితమే కాకుండా ఆయన కుటుంబం యొక్క జీవితమంతా మారిపోయింది. అందుకే నేను "జ్ఞానం ఉంటే అన్నీ ఉంటాయి" అంటాను. అందుకే అందరిని జ్ఞానాన్నే పెంచుకో మంటాను.

జ్ఞానం సంపాదించుకోవడం కోసం చేయవలసిన పనులు 1) తీవ్ర మైన 'శ్వాస మీద ధ్యాస' ధ్యాన సాధన, 2) సాత్వికమైన శాకాహారం తీసుకోవడం, 3) స్వాధ్యాయం, 4) ఆత్మజ్ఞాన సందేశాలు వినడం.

అందుచేత "మీరు చేసిందే మీ కూడా వస్తుంది", "మీ జ్ఞానమే మిమ్మల్ని రక్షిస్తుంది". మీరు ధనం సంపాదిస్తే ఆ ధనాన్ని మీరు రక్షించుకోవాలి. కానీ మీరు జ్ఞానాన్ని సంపాదించుకుంటే ఆ జ్ఞానమే మిమ్మల్ని రక్షిస్తుంది. పత్రిగారు చాలా సందర్భాల్లో ఆయన దగ్గరికి ఎవరైనా వారి భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలుసుకోవాలని వస్తే "ఇప్పుడు నువ్వు ఏం చేస్తున్నావో చెప్పు? నీ భవిష్యత్తు చెబుతాను" అని అనేవారు. అలాగే "ఇప్పుడు మీ జీవితం ఎలా ఉందో చెపితే, మీ గతమేంటో చెపుతాను" అనేవారు. అంటే దాని అర్థం "గతంలో మీరు చేసిన దాన్ని బట్టే ఇప్పుడు నీ జీవితం ఉంది. ఇప్పుడు మీరు చేసే దాన్ని బట్టే మీ భవిష్యత్తు ఉంటుంది" అని తెలుసుకోవాలి.

## ::5::

**"రాయిని పూజిస్తేనే భగవంతుడు లభించేటట్లు అయితే... అన్నిటికంటే పెద్ద రాయి అయిన ఆ పర్వతాన్ని పూజిస్తాను! అంతకంటే తిరగలిని పూజిస్తే కనీసం రొట్టెలు చేసుకునే పిండైనా లభిస్తుంది" అన్నారు కబీరు.**

తిరగలిని పూజిస్తే రొట్టె చేసుకునే పిండైనా లభిస్తుంది కానీ రాయిని పూజిస్తే ఏమీ లభించదని కబీరు ఉద్దేశం. ఎందుకంటే దైవాన్ని పట్టుకున్న వాడు మోక్షమే పొందుతాడు. ఏదో ఒక కష్టం, రెండు కష్టాలు పోవడం కాదు, దైవాన్నే పొందుతారు. సత్యం అంత గొప్పది, కానీ లోకంలో అంతా సత్యాన్ని కాకుండా అసత్యాన్ని పట్టుకుంటున్నారు.

**"శిలలను చూచి శివుడని భావింత్రు!**
**శిలలు శిలలే కానీ, శివుడు కాదు!**
**తనదులోని శివుని తానేల తెలియడో!**
**విశ్వదాభిరామ వినురవేమ!"**

అని వేమన కూడా చెప్పారు, ఈ విషయం పత్రిగారు చాలాసార్లు చెప్పారు. తనలో ఉన్న సత్యమైన శివుడిని తెలుసుకోలేక పోతున్నారు. మీరు ఎన్ని జన్మలెత్తినా చివరికి "ఆత్మే సత్యం" అని తెలుసుకునేదాకా చివరి జన్మల్లోకి రారు, రానట్టే. అది "అనుభవంలోకి" తెచ్చుకుంటే అదే చివరి జన్మ అవుతుంది. సత్యం అంత గొప్పది అని తెలుసుకోండి.

సత్యాన్ని ఆశ్రయించాలి, సత్యంలో జీవించాలి, అప్పుడు మీకు తిరుగు వుండదు. పత్రిగారు ప్రపంచవ్యాప్తంగా ఇంత పేరు ఎందుకు తెచ్చుకోగలిగారు అంటే?

1) ఆయన సత్యాన్ని తెలుసుకున్నాడు.
2) సత్యంలో జీవించాడు.
3) సత్యాన్ని చెప్తున్నాడు.

4) సత్యాన్నే అందరికీ ప్రచారం చేస్తున్నాడు.

అందుకోసమే ఆయన అంత గొప్ప స్థాయికి ఎదిగాడు. ఆయన నాకు పరిచయం అయిన 23 ఏళ్ల క్రితం ఉన్న స్థాయికి, తర్వాత 12 సంవత్సరాల లో ఆయనున్న స్థాయికి అసలు సంబంధమే లేదు!. నేను ఆలోచించాను, ఆయన ఇంతలా ఎలా ఎదిగాడు? ఏమిటి ఈ మార్పు? ఎందుకు ఆయనకు ఇంత క్రేజ్? అని చూస్తే, ఆయన సత్యాన్ని పట్టుకున్నాడు. సత్యాన్నే నిర్భయంగా, నిర్మొహమాటంగా అందరికీ చెబుతున్నాడు. అందుకే ఆయన ఇంత ఎదిగాడని నాకు అర్థమయింది. అప్పటి నుంచి నేను కూడా ఆయనలాగే ఎవరు ఏమనుకున్నా, ఏం చేసినా సత్యాన్ని పట్టుకొని, సత్యంలో జీవిస్తూ, సత్యాన్ని అందరికీ ప్రచారం చేయడం మొదలుపెట్టాను.

"ఆత్మే దైవం; ఆత్మే సత్యం." ఆత్మ తప్ప ఇంకేది దైవం కాదని చెప్పడం మొదలుపెట్టాను. పత్రిగారు ఏమన్నారంటే **"నీరు పల్లమెరుగు, సత్యం వ్యాప్తిని ఎరుగు"** అన్నారు. అంటే నీరు పల్లానికి వెళ్ళడం అన్నది ఎంత సహజమో, సత్యం అన్నది ప్రపంచమంతా వ్యాపించడం అన్నది కూడా అంతే సహజం. ఆయన తిడతారనో, కొడతారనో ఆయన్ని వదిలేసి వెళ్ళిపోయిన వాళ్ళు ఎంతోమంది ఉన్నారు కానీ అవేమీ ఆయన లెక్కచేయలేదు. ఎవరెన్ని అపోహలు పడి వెళ్ళిపోయినా ఆయన లెక్క చేయలేదు, ఆయన పని ఆయనదే. ఆయన అలా ఎదుగుతూనే ఉన్నాడు. ఎందుకంటే ఆయన సత్యాన్ని పట్టుకున్నాడు, మీరు కూడా ఆయనలా పెరగాలన్నా మీరు కూడా సత్యాన్ని పట్టుకోవలసిందే! అని నేను తెలుసుకున్నాను.

"సత్యం" అంటే "దైవము". దైవం అంటే "ఆత్మ." ఆత్మనే అంతా పట్టుకోవాలి. ఆ మార్గమే 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం అన్న విషయం తెలుసుకొని అదే చెప్పడం మొదలుపెట్టాను. ఎవరెన్ని రకాల ధ్యానాలు చెప్పినా మీరు "శ్వాస మీద ధ్యాస" పెడితేనే సత్యాన్ని ఆశ్రయించిన వారవుతారు, వారే

గొప్పవారు అవుతారు. ఇది నేను అనుభవంతో తెలుసుకున్నది. 'శ్వాస మీద ధ్యాస' ఉంచితే సత్యాన్ని అంటే భగవంతుడిని ఆశ్రయించినట్టు ఎలా అవుతుంది? అని మీకు సందేహం రావచ్చు.

కొంచెం తెలుసుకుందాం. మానవుడు అంటే మూడు 1) శరీరము 2) మనస్సు 3) ఆత్మ.

ఆత్మే దైవం. ఆత్మ పైన మనస్సు, మనస్సు పైన శరీరం ఉంది. ఎవరైనా ఆశ్రయించాల్సింది, పట్టుకోవాల్సింది ఆత్మను. ధ్యానంలో ముందు మీరు కళ్ళు మూసుకుంటారు, కళ్ళు మూయగానే మీరు శరీరం లోపల ఉంటారు. కళ్ళు తెరిస్తే శరీరం బయట ఉంటారు, కళ్ళు మూసిన వెంటనే ఆలోచనలు వస్తాయి, అసలు ఆలోచించేది ఎవరు? మనస్సు అంటే మీరు ఎక్కడున్నారు? మనస్సు దగ్గర ఉండిపోయారు. అంటే ఆత్మ దగ్గరికి చేరుకోలేదు.

సత్యాన్ని ఆశ్రయించలేదు ఎందుకంటే ఆలోచనలతో మనస్సు దగ్గర ఆగిపోయారు. అప్పుడు ఆలోచనలు కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" పెట్టాలి. అలా 'శ్వాస మీద ధ్యాస' పెడుతూ ఉంటే క్రమక్రమంగా ఆలోచనలు తగ్గుతూ, ఆలోచనలు లేని స్థితి వస్తుంది. ఆలోచనలు లేనప్పుడు మనస్సు లేనట్టే. మనస్సు లేనప్పుడు ఇక ఉన్నదేంటి? "ఆత్మ.". ఆత్మ అంటే భగవంతుడు, సత్యం. అప్పుడు మీరు ఎవరితో ఉన్నట్టు? భగవంతుడితో ఉన్నారు, సత్యంతో ఉన్నారు. గుర్తుంచుకోండి దైవం దగ్గరికి మనల్ని చేర్చేదే ధ్యానం. 'శ్వాస మీద ధ్యాస' ధ్యాన సాధన తప్ప ఇంకా ఏ రకమైన సాధన దైవం దగ్గరికి మిమ్మల్ని చేర్చలేదు. ఎందుకంటే ఈ ఒక్క సాధన వల్లే మనస్సు దాటి ఆత్మని చేరుకోగలరు, మిగిలిన సాధనలు అన్నీ మనస్సు దగ్గర ఆగిపోతాయి.

గైడింగ్‌లో మాటలు చెప్తారు, లేకపోతే సంగీతం పెడతారు. సంగీతం దేనితో వింటారు? అంటే? "మనస్సుతో", అంటే ఎక్కడ ఆగి పోయినట్టు? మనస్సు దగ్గర ఆగిపోయినట్టు. అంటే "అసత్యంతో ఉన్నారు." గుర్తుంచుకోండి

"సత్యమేవ జయతే" అన్నారు. అంటే సత్యం మాత్రమే జయిస్తుందని అర్థం. అంటే అసత్యానికి అపజయం అని అర్థం. నువ్వు ఏం చేసినా నీకు జయం కలగాలి అంటే నువ్వు సత్యం పట్టుకోవాలి. సత్యం తప్ప ఇంకేది పట్టుకున్నా నీకు జయం రాదు. అందుచేత సత్యం పట్టుకోగలిగే మార్గమే 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం అని తెలుసుకోవాలి.

తెలుసుకోండి అనేకరకాల ధ్యానాలు లేవు, ఉన్నది ఒక్కటే ధ్యానం అదే 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం అని కుండబద్దలు కొట్టి మరీ చెప్పారు పత్రిగారు. సత్యాన్ని పట్టుకుంటే మీరు కూడా ఆ స్థాయిలో ఎదుగుతారు.

"అసత్యం వద్దు; సత్యమే పట్టుకోవాలి" అని కబీరు స్పష్టంగా చెప్తున్నారు. "రాయిని పూజిస్తే భగవంతుడు లభించినట్లయితే అన్నిటికంటే పెద్ద రాయి అయినటువంటి పర్వతాన్నే నేను పూజిస్తాను" అన్నారంటే అర్థం చేసుకోండి. అంత గొప్పవారు చెప్పారంటే ఏమీ లేకుండా చెప్పరు కదా? మన ఎదుగుదల కోసమే కదా చెప్పేది. మనం మనకి నచ్చినట్టుగా జీవిస్తున్నాం. మరి జీవితం దుఃఖం లేకుండా ఉందా? అంటే లేదే. ఏదో ఒక ఇబ్బంది ఆర్థికపరంగా, కుటుంబ పరంగా, ఆరోగ్య పరంగా, సంసారంలో భార్య వల్ల, భర్త వల్ల, పిల్లల వల్ల ఎన్నో రకరకాల ఇబ్బందులు ఉంటాయి. ఎందుకంటే? సత్యం అంటే ఏమిటో తెలియకపోవడం వల్ల, సత్యాన్ని ఆశ్రయించకపోవడం వల్ల.

పెద్దలు చెప్పినవి రెండే మాటలు 1) సత్యం, 2) ధర్మం. ఈ రెండు తెలుసుకోవాలి. "సత్యం వద; ధర్మం చర" అన్నారు. అంటే సత్యాన్నే పలకాలి, ధర్మాన్నే ఆచరించాలి. నేను అందుకే అసత్యాన్ని చెప్పలేను. ఎవరు ఏమనుకున్నా సరే. చాలామంది "మీరు ఎందుకు విమర్శిస్తారు?" అంటారు. కానీ నేను మాట మీద ధ్యాస వద్దు, గైడింగ్ వద్దు అనే చెప్తాను. ఎందుకంటే అది అసత్యం. ఇలా చెప్పడం విమర్శ కాదు, సత్యాన్ని గట్టిగా చెప్పడం

అంటాను. అసత్యాన్ని వద్దన్నాను. పత్రిగారు 18 ఆదర్శ సూత్రాలలోని 14వ సూత్రంలో 'విగ్రహారాధన వద్దు' అన్నారు అంటే అసత్యం వద్దు అన్నారు. అది విమర్శ కాదు కదా? అలాగే నేను 'గైడింగ్ వద్దు' అన్నాను. గైడింగ్ అంటే మనస్సు దగ్గర ఆగిపోతున్నారు. మనస్సు అసత్యం. మరి అసత్యం వద్దని చెప్పడం విమర్శ కాదు కదా? ధ్యానంలో బాగా ఎదగాలంటే ఖచ్చితంగా 'శ్వాస మీద ధ్యాస' పెట్టి నిశ్శబ్ద ధ్యానం చేయవలసిందే!

పత్రిగారు సంగీతం పెట్టే కదా అందరితో ధ్యానం చేస్తున్నారు? మీరు వద్దు అంటారేమిటి? ఆయన చేయించేటప్పుడు మనం చేసుకోవడానికి ఏముంది అని అనుకోవచ్చు. ఈ అభిప్రాయం చాలామందికి ఉంది. కానీ "ధ్యానం అంటే మనస్సు పని చేయని స్థితి" అని చెప్తారు. మనస్సు పని చేయని స్థితిలో ఏముంటుంది? "ఆత్మ ఉంటుంది." అలా "ఆత్మను ఆశ్రయించడమే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం."

పత్రిగారు లాంటి స్థాయిలో ఉన్న శక్తివంతులు... "చెప్పింది చేయాలి కానీ చేసింది చేయకూడదు", గుర్తుపెట్టుకోండి వాళ్ళు చేశారని మీరు చేయ కూడదు. ఎందువలనంటే? షిరిడి సాయిబాబా వంట చేసేటప్పుడు చేయితో కలిపేవాడు కదా? ఆయన చేత్తో కలిపారని మీరు కూడా చెయ్యితో కలుపుతారా? అంటే కలపరు. ఎందుకు కలపరు? అని అడిగితే "ఆయన వేరండి– మేము వేరండి" అని చెప్తారు. అందుచేత ఆయన చేశారని మీరు చేయకూడదు. మన పత్రిగారు అంతటి స్థాయిలో ఉన్న వారే.

గుర్తుపెట్టుకోండి ఆయన చేశాడని మనం చేయకూడదు. అంతటి శక్తులు ఉన్నవారు దేనికైనా సమర్థులు. అందుచేత ఆయన "చెప్పింది చేయాలి." పత్రి గారు ధ్యానం అంటే 'శ్వాస మీద ధ్యాస' అని చెప్పారు. ఆయన చెప్పింది 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం. కానీ చేయించేది సంగీత ధ్యానం. ఆయన ఒకటి చెబుతున్నారు, ఒకటి చేయిస్తున్నారు, అందుచేత మీరు ఆయన

చెప్పింది చేయాలా? చేసేది చేయాలా? అంటే ఆయన చెప్పిందే చేయాలి, వాళ్ళే సక్సెస్ అవుతారు."

వీరబ్రహ్మేంద్ర స్వామి మాంసం పెడితే పండ్లు అయ్యాయట! అదీ వారి శక్తి. మీరు మాంసం పెడితే అది కుళ్ళిపోతుంది కూడా. పత్రిగారు ధ్యానం అంటే 'శ్వాస మీద ధ్యాస' అని ఎక్కడైనా వ్రాయించేవారు. అందుచేత గుర్తుపెట్టుకోండి "ఆత్మే సత్యం" మిగిలినవన్నీ అసత్యాలు. ఈ సృష్టిలో ఇంకేదున్నా అసత్యం. అందుచేత పట్టుకోవాల్సింది ఆత్మని.

**"రాయిని పూజిస్తే భగవంతుడు లభించేటట్టు అయితే అన్నిటికంటే పెద్ద రాయి అయినా పర్వతాన్నే నేను పూజిస్తానని, అంతకంటే తిరగలని పూజిస్తే రొట్టెలు చేసుకునే పిండి లభిస్తుంది"** అని కబీరు చెప్పిన దాంట్లో ఎంత అర్థం ఉంది. మహానుభావులు, గొప్పవారు సత్యాన్ని తెలుసుకున్నారు, సత్యంలో జీవిస్తున్నారు, సత్యాన్నే చెప్తున్నారు అందుకే అంత గొప్పవారయ్యారు.

కబీర్ చెప్పినటువంటి ఇంకో సందేశం.....

**"రేపు చేయాల్సిన పనిని ఈరోజే చేయి; ఈ రోజు చేయాల్సిన పనిని ఇప్పుడే చేయి, క్షణంలో ప్రళయం రావచ్చు; ఇంకెప్పుడు చేస్తావు."**

దీని అర్థం నువ్వు చేయాలనుకున్నది ఏదైనా సరే "వాయిదా వేయొద్దు." అందులో ఈ ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చాక అస్సలు వాయిదా వేయొద్దు.

ఆధ్యాత్మిక మార్గం అంటే భగవంతుని మార్గం, ఆత్మ మార్గం, జ్ఞాన మార్గం, మోక్ష మార్గం, జీవిత లక్ష్యాన్ని సాధించుకోగలిగే మార్గం, జన్మ రాహిత్యాన్ని కలిగించే మార్గం, చావు పుట్టుకలు లేని స్థితిని కలిగించే మార్గం, దుఃఖంలోంచి శాశ్వతంగా బయటపడేయగల మార్గం, శాశ్వత ఆనంద స్థితిని కలుగజేసే మార్గం. మనమంతా కూడా ఆ మార్గంలోకే వచ్చాం. దాని మీదే ఆసక్తి చూపిస్తున్నాము. శ్రద్ధతో కొనసాగిస్తే ఖచ్చితంగా సాధించి తీరుతాం,

సాధన చేసేవారు సాధిస్తారు. అందుచేత ఈ మార్గంలో ఎప్పుడూ వాయిదా వేయొద్దు. నువ్వు రేపు చేయాలి అనుకున్నది ఈ రోజే చెయ్యి.

ఈ మార్గంలో పయనించేటప్పుడు "ఆ పుస్తకం చదవాలి, పలానా సేవ చేయాలి, పలానా క్లాస్ చెప్పాలని ఎన్నో అనుకుంటారు. కానీ అవి వాయిదా వేయొద్దు. చాలామంది "ఇంకా చాలా వయస్సు ఉంది, అప్పుడే కంగారు ఏమిటి? అని అనుకుంటారు. అది మూర్ఖత్వం. ఏమో! రేపు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు? ఎప్పుడు ఏ యుద్ధం వస్తుందో? ఎప్పుడు ఏ దేశం నాశనం అవుతుందో ఎవరికి తెలుసు? ఇప్పుడు చాలా ఘోరంగా ఉంది. అందరూ ఆయుధాలు పెంచుకున్నారు. ఎవరి మీద కోపం వచ్చినా ఒకరి మీద ఒకరు బాంబులు వేసుకోవడమే. ఏమో! ఎప్పుడు ఏం జరుగుతుందో? "చెయ్యాలనుకున్నవి ఇప్పుడే చేయండి." ఈ విషయం అర్థమైంది కాబట్టే మేడమ్ కి ఓపిక లేకపోయినా క్లాసెస్ చెప్పడానికి వెళ్తుంది. రేపు ప్రొద్దున నా పరిస్థితి ఎలా ఉంటుందో? ఇప్పుడు కాస్త ఓపిక ఉన్నప్పుడే నేను వెళ్ళాలి, వెళ్ళడమేమిటి? సంపాదించుకునేది సంపాదించుకోవాలి అని ఆమె ఎంతో కష్టపడి తిరుగుతుంది.

జీవితమంటే ఏమీ లేదు. మీరు పదిమందికి మంచి చేయగలిగితే అదే అసలైన జీవితం. మీరు ఆలోచించవలసింది ఒక్కటే "నా వల్ల ఎంతమందికి మంచి జరిగింది? ఇంకా నేను ఎంతమందికి చేయగలను? ఏ రకంగా చేయగలను?" అని మంచి చేయడానికి ప్రయత్నించాలి. ఆ స్థితి బుద్ధి బాగా వికసించినప్పుడు వస్తుంది. దానికోసం తీవ్రాతి తీవ్రంగా 'శ్వాస మీద ధ్యాస' వుంచిఇ ధ్యానం చేయాలి. అలా చేసిన వారికి ఎవరూ చెప్పే అవసరం లేదు. వారి బుద్ధే వారిని నడిపిస్తుంది. అలాంటి వారికి అంతా లాభమే. అందుచేత అంతంత గొప్పవారి మాటలు మనం అర్థం చేసుకోవాలి. వాటిని ఆచరించే ప్రయత్నం చేయాలి.

::6::

**"సద్గురువు సత్యాసత్యాల భేదాన్ని చెప్పేవాడు; అది తెలుసుకున్న శిష్యుడే ధన్యుడు; అతని భాగ్యమే భాగ్యము."**

సత్యము అంటే నిత్యమైనది. నిత్యమైనది అంటే శాశ్వతమైనది. శాశ్వతమైనది అంటే ఎల్లప్పుడూ ఉండేది. ఎల్లప్పుడూ ఉండేది అంటే ఏ మాత్రం మార్పు చెందనిది. మార్పు చెందనిది అంటే కాలాలు మారిన, యుగాలు మారిన మారనిది. ఈ లక్షణాలు దేంట్లో ఉంటాయో దాన్ని "సత్యము" అంటారు. ఇందులో ఏ ఒక్క లక్షణం లేకపోయినా అది అసత్యమే.

ఈ లక్షణాలు దేంట్లో ఉంటాయో తెలుసుకుందాం. మీరు కనుక గమనిస్తే ఈ ప్రపంచంలో మీ కంటికి కనిపించే దేనిలో ఈ లక్షణాలు ఉండవు. చాలామంది చంద్రుడు, సూర్యుడు అని చెప్తారు కానీ అవి కూడా తాత్కాలికమే. మీరు 100 సంవత్సరాలు ఉన్నట్టు అవి కొన్ని కోట్ల సంవత్సరాలు ఉండొచ్చు కానీ అది తాత్కాలికమే. ఈ సృష్టిలో ఈ లక్షణాలు కలిగి వున్నది ఒక్కటే ఒక్కటి, అదే "భగవంతుడు." ఈ లక్షణాలు కలిగిన దానికి పేర్లు చెప్పలేం కానీ పెద్దలు దానికి "ఆత్మ" అని ఒక పేరు పెట్టారు. ఈ ఆత్మనే "పరబ్రహ్మ" అని కూడ అంటారు. అంటే ఆత్మే సత్యము, పరబ్రహ్మే సత్యము. "సత్యమే భగవంతుడు."

ఈ సృష్టిలో 'ఆత్మ' తప్ప అంటే భగవంతుడు తప్ప ఇంక ఏదైనా అసత్యమే. ఆఖరికి మీరు అనుకునే "విగ్రహం" కూడా అసత్యమే. కొంచెం ఆలోచించండి విగ్రహం ఎక్కడి నుంచి వచ్చింది? ఒక శిల్పి చెక్కితే విగ్రహం తయారైంది. శిల్పి విగ్రహం దేని నుంచి చెక్కాడు? రాయి నుంచి. రాయి ఎక్కడి నుంచి వచ్చింది? రాయి కొండలో నుంచి వచ్చింది. శిల్పి కొండలోంచి ఒక రాయిని తీసుకొచ్చి దానిని అందమైన శిల్పంలా చెక్కుతాడు. చివరికి ఒక అందమైన రూపం తయారు చేస్తాడు. దానికి మెరుగులు దిద్ది, పాలిష్

చేసి చూడటానికి చాలా ఆకర్షణీయంగా పెడతాడు. అంతకుముందు ఒక రాయి ఇప్పుడు అందమైన బొమ్మ కింద తయారయింది. అంటే మారిందా లేదా? మరి మార్పు చెందేది సత్యమా? భగవంతుడా? భగవంతుడి లక్షణాలు ఉన్నాయా? లేవే. ఈ విషయాలనే సద్గురువు చెప్తాడు. ఈ భేదాన్ని చెప్పేవాడే సద్గురువు, ఈ విషయమే కబీర్ దాస్ చెప్పారు.

నేను కూడా వెంకటేశ్వర స్వామి మందిరం కట్టించాను. ఆ మందిరానికి కావాల్సిన విగ్రహం కోసం తెనాలిలో శిల్పులు బాగా చెక్కుతారు అంటే వెళ్ళి ఆర్డర్ ఇచ్చాను. ఒక నాలుగు మాసాలు పట్టింది. నేను ప్రతి నెల వెళ్ళి ఆ పనులు ఎంతవరకు వచ్చాయి అని చూసేవాడిని. మొదట్లో వాళ్ళు ఆ రాయి మీద ఎక్కి చెక్కుతూ ఉంటే ఏమీ అనిపించలేదు కానీ రెండో నెల, మూడో నెలకి కొంచెం ఆకారం వచ్చింది. అప్పుడు "దేవుడుని తొక్కేస్తున్నారు ఏంటి? ఇది ఎంత దోషం? వీళ్ళు ఎంత పాపం చేస్తున్నారు?" అని అనుకున్నాను.

ఒకసారి వెళ్ళినప్పుడు అనుకోకుండా విగ్రహానికి నా కాలు తగిలింది. నేను లోపల ఎంతో బాధ పడ్డాను. "అరే నేను ఆయన్ని తన్నేసానా?" అని ఆయన నామాన్ని పదివేల సార్లు స్మరిస్తే ఆ దోషం పోతుందని నాకు నేను ప్రాయశ్చిత్తం చేసుకున్నాను. అంత భక్తుడిని మరి! నేను ఆఖరులో వాళ్ళనే అడిగాను "దేవుడిని అలా తొక్కేస్తున్నారు అది పాపం కాదా అని?". "ఎంత విగ్రహం తయారైన ఆఖరులో "కళ్ళు" పెట్టేదాకా ఆయన వెంకటేశ్వర స్వామి కాదు. కళ్ళు పెట్టిన తర్వాతనే ఆయన వెంకటేశ్వర స్వామి క్రింద లెక్కకు వస్తారు అన్నాడు. అప్పుడు మేమూ పవిత్రంగానే చూస్తాము" అని వారు అన్నారు.

నేను ఈ ధ్యాన మార్గంలోకి వచ్చాకే అది శిల్పము, మానవులు సృష్టించింది, అది ఎప్పుడూ అలా శాశ్వతంగా లేదు అని అర్థమైంది. అది

దేవుడి లక్షణం కాదు, అది సత్యం కాదు అని అర్థమైంది. ఈ విషయాలు నాకు పత్రిగారు వచ్చేంతవరకు, ఆయన ధైర్యంగా చెప్పేంతవరకు నాలో కూడా ధైర్యం రాలేదు. అంతటి గొప్ప సద్గురువు సత్యం ఏమిటో, అసత్యం ఏమిటో ఆ తేడా చెప్పినప్పుడే అర్థమైంది. కబీరుదాసు కూడా **"సద్గురువు సత్యాసత్యాల భేదాన్ని వివరించి చెప్పగలడు"** అని చెప్తున్నాడు.

పత్రిగారు వచ్చి చెప్పేంతవరకు భయపడే వాడిని. అప్పటిదాకా 'సత్యం' భగవంతుడు అని కూడా తెలియదు. పత్రిగారు 18 ఆదర్శ సూత్రాలు తూ.చ. తప్పకుండా పాటించినవారే "పిరమిడ్ మాస్టర్" అన్నారు.

పత్రిగారు బోధించింది "శ్వాస మీద ధ్యాస" ధ్యానమైతే చాలామంది 'మాట మీద ధ్యాస, మ్యూజిక్ మీద ధ్యాస' ధ్యానం చేస్తున్నారు. ఆయన చెప్పింది ఒకటి, వీళ్ళు చేసేది ఒకటి. ఆయన డబ్బులు వసూలు చేయొద్దు అంటే వీళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు.

ఆయన 18 ఆదర్శ సూత్రాలలో 14 వ సూత్రం "విగ్రహారాధన వద్దు, సత్యారాధన చేయాలి" అన్నారు. ఈ సూత్రంలో పత్రిగారు 'విగ్రహ ఆరాధన వద్దు' అన్నారు కానీ "ఆరాధనలు వద్దు" అనలేదు. "సత్య ఆరాధన చేయాలి" అంటే సత్యాన్ని ఆరాధించు అన్నారు. ఎందుకంటే సత్యమే భగవంతుడు కాబట్టి, సత్యమే దైవం కాబట్టి, సత్యమే పరబ్రహ్మ కాబట్టి. ఈ 14వ సూత్రం చదివిన తర్వాత నేను అసలు సత్యమేంటి? అసత్యమేంటి? అని అధ్యయనం చేశాక అంతా అర్థమైంది.

మొదట్లో నేను కూడ భయపడ్డాను. అది ఒక్కటి తప్పించి 17 సూత్రాలు పెట్టి ఉంటే బాగుండు అని అనుకున్నాను. ఎందుకంటే దానివల్ల చాలామంది ధ్యానంలోకి రావడం లేదు, పత్రిగారు ఇలా చెప్తున్నాడు అనుకున్నారు. ఆ ధ్యానమా! దేవుడు లేడు అంటారు, అది మనకి ఎందుకు? అన్నవారు ఎంతోమంది ఉన్నారు. కానీ చెప్పగా చెప్పగా అర్థం చేసుకున్నవారు

ఉన్నారు, మిగిలినవారు వెళ్ళిపోయారు. నా విషయానికి వస్తే నేను విగ్రహం అంటే అసత్యాన్ని పట్టుకున్నన్ని సంవత్సరాలు నాలో ఏ మార్పు లేదు. ఎన్నో తప్పులు చేసేవాడిని, పాపాలు చేసేవాడిని, వ్యాపారం చేస్తే నోటిలోంచి ఎప్పుడూ నిజం వచ్చేది కాదు.

పత్రిగారు పరిచయమైన తర్వాత "నువ్వు ధ్యానం అందరికీ చెప్పాలయ్యా" అన్నారు. అప్పుడు నేను మీ అంత అయిన తర్వాత చెప్తాను అన్నాను, ఆయన సరే అన్నారు కాని వెంటనే లోపల "అంతటి మహానుభావుడు నువ్వు ఆ పని చెయ్యి అని చెప్పితే నేనేంటి వంకలు చెబుతున్నాను?" అనే అంతర్మధనం జరిగింది. నాకు అనవసరం, ఆయన చెప్పాడు, నేను చేయాలి, గురువుని నిజంగా నమ్మినవాడు చెప్పింది చేస్తాడు అనుకుని "సరే సార్ మీరు చెప్పినట్టు చేస్తాను" అని నా మాట నేను మళ్ళీ సర్దుకున్నాను, ఆయన కూడా ఏం మాట్లాడలేదు.

ఆయనకి చెప్తాను అని చెప్పాను కదా? మరి చెయ్యాలి కదా? అలా అన్ని ఊర్లూ తిరుగుతూ నీతులు, ధర్మాలు, సత్యాలు అన్ని బోధించేవాడిని. అధర్మంగా ఉండకూడదు, అధర్మంగా సంపాదించకూడదు, ధర్మము, అధర్మము అన్నీ చెప్పేవాడిని. కానీ మళ్ళీ వచ్చిన తర్వాత వ్యాపారంలో అంతా అధర్మమే. పైకి ఎన్ని మాట్లాడుతున్నా లోపల ఉన్నవాడికి అంటే (ఆత్మకి/ పరబ్రహ్మకి తెలియదా? తెలిసి ఊరుకుంటాడా? "నువ్వు చెప్పేది ఏమిటి? చేస్తున్నది ఏమిటి?" అని లోపల ఆత్మ ఘోష. అదే నాకు జరిగింది. కొన్ని రోజుల తర్వాత నేను ఆలోచించాను, "నేను ధనం సంపాదిస్తున్నానా? పాపం సంపాదిస్తున్నానా?" అనే ప్రశ్న వచ్చింది. నేను సంపాదిస్తున్నది ధనం కాదు ఖచ్చితంగా "పాపమే" అని అర్థమైంది.

నా సంపదలు పెరగడం కాదు. నా పాపాలు బాగా పెరిగాయి అనే విషయం ఈ ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత అర్థమయ్యింది. అప్పుడు అంటే

20 ఏళ్ల క్రితమే ఇది నా వల్ల కాదు. ఈ వ్యాపారం నేను చేయలేను అని మా పిల్లలని పిలిచి నాకు ఉన్నది చాలు, ఈ వ్యాపారం నేను చేయలేను, మీరు కావాలంటే చేసుకోండి. నాకు వాటా కూడా వద్దు అని చెప్పేసాను. వ్యాపారంలో వాటా వుంటే "పాపం"లో కూడా వాటా వున్నట్టే అని వాటా కూడా వద్దన్నాను. అప్పటినుంచి ధన సంపాదన ఆపి "జ్ఞాన సంపాదన" మొదలుపెట్టాను.

జ్ఞానం సంపాదించే కొద్దీ సత్యానికి, అసత్యానికి ఉన్న భేదం. ఎవరు భగవంతుడు? ఎవరు భగవంతుడు కాదు? అనే భేదం తెలిసింది. అప్పుడు సత్యాన్నే పట్టుకోవడం మొదలుపెట్టాను. 'సత్యం' అంటే ఆత్మ, ఆత్మను పట్టుకునే మార్గమే 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం. ఇంక ఏ రకమైన ధ్యానం చేసినా ఆ సత్యమైన భగవంతుడిని పట్టుకోలేరు, ఆయన్ని పట్టుకుంటేనే ఎవరైనా ఎదుగుతారు, గొప్పవారు అవుతారు అన్నది అర్థమైంది. "శ్వాస మీద ధ్యాస" పెట్టి ధ్యానం చేసినప్పటి నుంచి నాలో విపరీతమైన మార్పులు వచ్చాయి. ఒక్కటే గుర్తుపెట్టుకోండి "అధర్మంగా సంపాదిస్తే సుఖశాంతులతో జీవించలేరు." మీకు తాత్కాలికంగా డబ్బులు కనిపించవచ్చు కానీ సుఖశాంతులు ఉండవు.

మన పురాణాలలో చూసుకుంటే దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు, దుష్ట చతుష్టయం, వారి తెలివితేటలు అన్నీ ఉపయోగించారు. ధర్మరాజు బలహీనత పట్టుకొని "జూదంలో ఓడిస్తే మొత్తం రాజ్యమంతా మనదైపోతుంది" అని కౌరవుల తరపున శకునిని పెట్టి ధర్మరాజుని ఓడించారు. అధర్మ జూదంలో దుర్యోధనుడు తన కక్షని తీర్చుకున్నాడు. కానీ అధర్మంగా సంపాదించడం వల్ల అది ఎంత కాలం ఉంది? యుద్ధం వచ్చింది. యుద్ధంలో కౌరవులంతా నాశనం అయ్యారు, వాళ్ళ రాజ్యం కూడా కోల్పోయారు. ధర్మంగా ఉన్న పాండవులకి వాళ్ళ రాజ్యం రాబట్టుకోవడమే కాదు కౌరవుల రాజ్యం కూడా సాధించగలిగారు. అందుకే "అంతిమ విజయం ధర్మానిదే" అంటారు.

విచిత్రం ఏమిటంటే భీష్మ పితామహుడిని ఓడించే శక్తి ఎవరికీ లేదు. అలాంటి భీష్ముడు కూడా ఓడిపోవలసి వచ్చింది. భీష్ముడు ఎందుకు ఓడిపోయాడు? అధర్మం పక్షాన నిలబడడం వల్ల. అలాగే మీరు అధర్మంగా జీవించడమే కాదు, అధర్మాన్ని ప్రోత్సహించినా, అధర్మపక్షాన నిలబడ్డా దాని ఫలితం అనుభవించాల్సిందే! గొప్ప దానకర్ణుడైన కర్ణుడు కూడా అధర్మపక్షాన నిలబడ్డందుకు పరాజయం పాలయ్యాడు. ఇవన్నీ జ్ఞానం పెరిగే కొద్దీ తెలుసుకుంటూ ఉంటారు.

తెలుసుకున్నవి అన్ని ఆచరించగలగాలి అంటే ముందు "బుద్ధి వికసించాలి." బుద్ధి ఎంత వికసిస్తే సత్యం ఏమిటో, అసత్యం ఏమిటో, ధర్మమేమిటో, అధర్మం ఏమిటో, ఏది చేయాలో–ఏది చేయకూడదో అన్నీ బాగా అర్థమవుతాయి. అవసరమైనవి తీసుకొని అవసరం లేనివి వదిలేస్తారు.


**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## ::7::

**"నరుడు నారాయణ స్వరూపుడు; కేవలం శరీరధారి కాదు; ఈ శరీరం ధూళిలో కలిసిపోయే లోపే తెలుసుకోవాల్సింది తెలుసుకో."**

కబీరు చెప్పిన ఈ సందేశంలో చాలా అర్థముంది. శరీరమే మానవుడు కాదు. మానవుడు నారాయణ స్వరూపుడు, భగవంతుడు, పరబ్రహ్మ. పనికిరాని మట్టికుండ కాదు, నాశనం అయిపోయేది కాదు. నరుడు సాక్షాత్తు నారాయణ స్వరూపుడు అన్నారు. ఇక్కడ కబీరు మీరు 'ఆత్మ', ఆత్మే భగవంతుడు, ఆత్మే పరబ్రహ్మ అని చెప్తున్నారు. కబీర్ చెప్పిన ఈ విషయాన్నే "శ్రీ కృష్ణ భగవానుడు" కూడా చెప్పారు.

**శ్లో॥ అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః**
**అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ (భ.గీ.10-20)**

అర్జునా నేను ఆత్మను, సమస్త జీవులలో నేను ఉన్నాను. అంటే 'ఆత్మే భగవంతుడు' అని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆత్మే భగవంతుడు అయినప్పుడు 'ఆత్మే నేను' అని తెలుసుకోవాలి. అంటే "నేనే ఆ భగవంతుడిని."

ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, పూజిస్తున్నారో, ఆరాధిస్తున్నారో ఆయన ఎవరో కాదు "మీరే!." ఎవరినైతే రక్షించమని, కాపాడమని వేడుకుంటున్నారో ఆయన మీరే!. మీరే ఆయన అయినప్పుడు మిమ్మల్ని ఎవరు ఆదుకుంటారు? ఎవరు ఉద్ధరిస్తారు? మనల్ని మనమే ఉద్ధరించుకోవాలి. అదే కదా శ్రీకృష్ణుల వారు చెప్పింది.

**భ.గీ. ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్**
**ఆత్మైవ హ్యాత్మనో బంధురాత్మైవ రిపురాత్మనః (భ.గీ.6-5)**

మరి "నేనే నారాయణుడిని అయితే నా జీవితం ఇలా ఎందుకు ఉంది?" అని సందేహపడవచ్చు. నారాయణుడు ఎక్కడో ఉంటాడు. ఆయన వచ్చి రక్షిస్తాడు, ఉద్ధరిస్తాడని నమ్ముతారు. భగవద్గీతలో ఈ శ్లోకం అర్థం అయితే మిమ్మల్ని మీరే ఉద్ధరించుకునే ప్రయత్నం చేస్తారు. ఇంతకీ

నారాయణుడు ఎవరు? "ఈ నరుడే." కబీర్ ఈ విషయాన్నే తెలుసుకోమని అంటున్నాడు.

ఈ శరీరం మట్టిలో కలిసిపోయే లోపులోనే తెలుసుకోవాల్సింది తెలుసుకో అన్నారు. తెలుసుకోవాల్సింది ఏమిటి? నేను ఏ దైవం గురించైతే ఇన్ని సంవత్సరాల నుంచి ప్రార్థించానో "ఆ దైవం నేనే" అని తెలుసుకోవాలి.

రమణ మహర్షి కూడా చెప్పారు కదా ''నువ్వు ఎవరో?'' తెలుసుకోమని. ఇది తెలుసుకుంటే "నేను దైవం" అన్నట్టుగా జీవిస్తారు. అదే "మోక్షం." ఇది అర్థం కాలేదు కాబట్టే ప్రవర్తన మారట్లేదు.

నేను వెంకటేశ్వర స్వామికి వీరభక్తుడిని కానీ 2002 లో పత్రిగారి పరిచయం తర్వాత "నేను దేహం కాదు; నేను ఆత్మను." ఆత్మే దేవుడు కాబట్టి నేను దేవుడిని; "నేనే కాదు అందరూ ఆత్మలే, అందరూ దేవుళ్ళే" అన్న విషయం అర్థమైంది.

పత్రిగారు విగ్రహారాధన గురించి ఇంతలా ఎందుకు చెప్తున్నాడు? అని ఆలోచించాను. దానిలో భాగంగా పుస్తకాలు చదివాను, భగవద్గీత, ఉపనిషత్తులు లాంటి పురాణాలు చదివాను. పత్రిగారి వీడియోలు, ఎందరో మహానుభావులు చెప్పిన విషయాలు కూడా విన్నాను. కొంతమందిని ఈ విషయంలో ప్రశ్నలు వేశాను. అన్నీ తెలుసుకున్నాక ఆయన చెప్పింది "సత్యం" అని నాకు అర్థమైంది. ఆయన చెప్పింది ఒక్కటే, విగ్రహము "దేవుడు" కాదు అని.

విగ్రహం దేవుడు కాకపోతే మరి దేవుడు ఎవరు? ఎక్కడ ఉంటాడు? ఆయన ఏం చేస్తూ ఉంటాడు? ఆయన్ని ఎలా ఆరాధించాలి? అన్నవి తెలుసుకోవాలి. ఎవరైతే "విగ్రహం దేవుడు" అనే నమ్మకంతో ఉన్నారో వారు ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకోవాలి. తెలుసుకోకుండా ఎలా పూజిస్తారు? అందుకే కబీర్ "ఈ శరీరం మట్టిలో కలిసిపోయే లోపులో నువ్వు తెలుసుకోవాల్సింది తెలుసుకో" అని అన్నారు.

ఎందుకు తెలుసుకోవాలి? జన్మజన్మల నుంచి దేవుడా! దేవుడా! అని ఎన్నో చోట్లకి తిరుగుతున్నారు కానీ ఎన్ని చోట్లు తిరిగినా ఎవరూ కనబడరే! పోనీ ఎవరైనా చూశారా? అంటే ఎవరూ చూడలేదు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సాక్షాత్తు భగవద్గీతలోనే ఉన్నాయి. మొదటి రెండు ప్రశ్నలకి జవాబు "10అ-20వ శ్లోకంలో" ఉంది.

ఆయన ఆత్మ రూపంలో అందరిలో, అన్నింటిలో స్థితమై ఉన్నాడని. ఆత్మని ఆశ్రయించే మార్గమే "శ్వాస మీద ధ్యాస" పెట్టి ధ్యానం చేయడం అని పత్రీజీ చెప్పడం జరిగిఇంది. ఇలా చేసినవారు సాక్షాత్తు ఆ పరబ్రహ్మను ఆరాధించినట్టు. విగ్రహం కేవలం దేవుడి యొక్క ప్రతిరూపం మాత్రమే కానీ దేవుడు కాదు. రూపం ఒకటే ఉంటుంది, ప్రతిరూపాలు అనేకం ఉంటాయి. అందుచేత ఆయన్ని పట్టుకున్న వారు గొప్పవారు కానీ ప్రతిరూపాన్ని పట్టుకున్నవారు గొప్పవారు ఎలా అవుతారు? బుద్ధి ఉన్నవారు "రూపాన్ని" పట్టుకుంటారు.

నేను ప్రతిరూపాన్ని పట్టుకున్నంతసేపు ఐదు నిమిషాలు మాట్లాడలేక పోయేవాడిని. భగవంతుడి యొక్క 'సత్య రూపాన్ని' 'ఆత్మ'ను పట్టుకున్నాక రోజుల తరబడి క్లాసులు చెప్తున్నాను. నాలో ఎంత మార్పో! ఇంతకుముందు ఒక పుస్తకం కాదు కదా, ఒక్క పేజీ కూడా వ్రాయలేకపోయేవాడిని. భగవంతుడు యొక్క సత్యరూపాన్ని అంటే ఆత్మను పట్టుకున్నప్పటి నుంచి దాదాపుగా '90 పుస్తకాలు' వ్రాసాను.

ప్రతిరూపం పట్టుకున్నప్పుడు నా దగ్గరికి ఎవరు వచ్చేవారు కాదు. ఇప్పుడు జ్ఞానం కోసం ఎంతో మంది వస్తున్నారు. ఇదివరకు అంతా అశాంతే, ఇప్పుడు అంతా శాంతి. అంతకుముందు ఆనందమంటే ఏమిటో తెలియదు? ఇప్పుడు అంతా ఆనందమే. ఎన్ని మార్పులు వచ్చాయో! ఇంతకుముందు అంతా అజ్ఞానమే. చేయకూడని పనులు చేసేవాడిని, తప్పులు చేసేవాడిని, పాపాలు చేసేవాడిని. ఇప్పుడు నేను తప్పులు సరిచేసుకోవడమే కాకుండా

మీకు అదే చెబుతున్నాను. ఇదివరకు డబ్బు సంపాదనకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చాను, ఇప్పుడు జ్ఞాన సంపాదనకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నాను. ఎంత తేడా వచ్చిందో! సత్యమైన భగవంతుడిని పట్టుకున్నవారు ఎంత గొప్ప స్థితికి వెళ్తారో! అసత్యమైన విగ్రహాన్ని పట్టుకుంటే ఏ ఫలితం లేదు.

సత్యమైన భగవంతుడిని పట్టుకోవడం వల్ల నా గుణాలు మారాయి, నా బుద్ధి బాగా వికసించింది, నా జ్ఞానం ఉదయించింది. గత జన్మలో నేను సంపాదించినదంతా నాకు స్ఫురణకు వస్తుంది. ఎలా అంటే? పత్రిగారు చెప్పిన 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం చేయడంతో నాలోనికి నేను ప్రయాణించాను. లోపల ఉన్న ఆత్మను పట్టుకున్నాను. లోపల ఉన్నది "స్వయంగా ఆ వెంకటేశ్వరస్వామియే!"

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే... పాట పాడుతూ హీనాధికము లెందు లేవు "అందరికి శ్రీహరే అంతరాత్మ" అని ఈ విషయం అన్నమాచార్యుల వారు చెప్పారు. ఆయన చెప్పింది సత్యమే. ఇది విన్నాక "పత్రిగారు చెప్పింది సత్యం" అని నాకు అర్థమైంది.

అన్నమాచార్యులు చెప్పిందే నువ్వు నరుడివి కాదు నారాయణుడివి. ఈ శరీరం మట్టిలో కలిసిపోయేలోపు నువ్వు తెలుసుకోవాల్సింది తెలుసుకో. నువ్వు ఎవరో తెలుసుకో? నువ్వు "నారాయణుడివని" తెలుసుకో అని కబీర్ కూడా చెబుతున్నాడు. పత్రిగారు చెప్పిన 'శ్వాస మీద ధ్యాస' ధ్యానంతో నా లోపల ఉన్న వెంకటేశ్వరస్వామితో గంటలు గంటలు ఉండిపోయేవాడిని. ఆయన విగ్రహాన్ని పట్టుకున్నన్ని రోజులు ఏ మార్పు లేదు. కానీ ఆయన సత్య స్వరూపాన్ని ఆశ్రయిస్తే నాలో విపరీతమైన మార్పులు. ఇది అర్థం చేసుకుంటే ధ్యానం మానమన్నా మానరు.

ఆయనతో ఉన్నారంటే ఉండేది అంతా ఆనందమే. ఆయన సచ్చిదానంద స్వరూపుడు, ఆనందం తప్ప ఇంకేమీ లేదు. ఎవరైతే ఆలోచనలు

లేని స్థితిలో ఆత్మతో ఉంటారో వారు ఆనందంతో ఉన్నట్టు లెక్క. అందుకే గంటలు నిమిషాల్లా గడిచిపోతాయి, ఆయన లక్షణాలు అన్నీ వచ్చేస్తాయి, ఎంతో మార్పు వస్తుంది. ఆయనతో ఉండండి, ఆనందాన్ని పొందండి, ఆయన ద్వారా పొందే లాభాలన్నీ పొందండి.

మానవుడు చేసే పనుల్లో ఇంతకంటే గొప్ప పని ఏముంది? ధ్యానం అంటే రోగాలు పోగొట్టేది కాదు, కోరికలు తీర్చేది కాదు, లాభాలు తెచ్చి పెట్టేది కాదు. గుర్తుపెట్టుకోండి భగవంతుడితో ఉండేదే ధ్యానం. చూడండి మీరు మూడు నెలలు ఒక తాగుబోతుతో ఉంటే తాగుబోతు అయిపోతారు, దొంగతనం చేసే వాడితో ఉంటే దొంగగా తయారవుతారు, పేకాట ఆడేవాడితో ఉంటే పేకాటలో నిపుణులు అయిపోతారు. కానీ "భగవంతుడితో ఉంటే భగవంతుడు అయిపోతారు."


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

::8::

**"ఈ చిన్ని జీవితం కోసం ఏం సంపాదిస్తున్నావు? ఏమి సంగ్రహం చేస్తున్నావు? ప్రజలందరూ శరీరం, ఇల్లు, సంపద, రాజ్యం వదిలిపెట్టి వెళ్ళిపోతూనే ఉన్నారు."**

మానవులందరినీ గమనించినట్లయితే ఇంచుమించు జీవితమంతా డబ్బు సంపాదించడం కోసం, ఎన్నో సంపదల కోసం, కార్లు, బంగాళాలు, బంగారం ఇలా ఎన్నో సంపాదించుకోవడానికి కష్టపడతారు, జీవితమంతా వాటి కోసమే ప్రయత్నిస్తున్నారు. మానవులు రోజులో ఎక్కువ సమయం ధన సంపాదనకు కేటాయిస్తున్నారు, అలా జీవితాంతం సంపాదిస్తూనే ఉంటారు.

ఇంకా కొంతమంది ధర్మంగా సంపాదించడం కాదు. దోచు కుంటున్నారు, మోసగిస్తున్నారు. కానీ ఏవైతే వారి జీవితమంతా శ్రమపడి, జీవితమంతా దానికే కేటాయించి సంపాదిస్తున్నారో అవన్నీ వదిలేసి వెళ్ళిపోతున్నారని కబీర్ చెప్తున్నారు. అంతేకాదు వారు జీవిత కాలమంతా భార్య, భర్త, పిల్లలు, కుటుంబం, బంధువులు, స్నేహితులు అని ఎందరినో సంపాదించుకుంటున్నారు కానీ వారందరినీ వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు.

ఆయన ఇలా ఎందుకు అన్నారు? అని ఆలోచించాలి. ఇలా వదిలి పెట్టి వెళ్ళిపోవడానికా సంపాదించుకునేది? ఇవన్నీ న్యాయంగా సంపా దిస్తున్నారా? అంటే అదీ లేదు. తప్పులు చేస్తున్నారు, పాపాలు చేస్తున్నారు, అధర్మంగా వ్యవహరిస్తున్నారు, చివరికి అన్నీ వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు. వదిలిపెట్టి వెళ్ళిపోయే వాటిని సంపాదించడం కోసం ఎన్నో తప్పులు, పాపాలు చేస్తున్నారు. వేటి కోసం ఆరాటపడి తప్పులు, పాపాలు చేస్తున్నారో అవి ఏవి వారి "కూడా రావు." కానీ చివరకు వారు చేసిన "తప్పులు, పాపాల ఫలితమే వారి కూడా వస్తుంది." ఇంత ఆరాటమంతా వదిలేసి వెళ్ళిపోయే వాటి కోసమా? అని కబీర్ చెబుతున్నాడు.

బ్రతకడానికి తప్పులు చేయనక్కర్లేదు, పాపాలు చేయనక్కర్లేదు, ధర్మం తప్పనక్కర్లేదు, సృష్టి విరుద్ధంగా సంపాదించనక్కర్లేదు. బ్రతకడానికి కావలసిన అవసరాలకి ఇన్ని రకాల పాపాలు చేయక్కర్లేదు. వారికే కాకుండా ఇంకా పది తరాలకి సరిపడా సంపాదించినా తృప్తి చెందట్లేదే! ఎన్ని మోసాలు చేస్తున్నారు, ఎన్ని దౌర్జన్యాలు చేస్తున్నారు, ఎన్ని అక్రమాలు చేస్తున్నారు, ఎన్ని దొంగ మాటలు మాట్లాడుతున్నారు. ఇంతా చేసేది వదిలిపెట్టి వెళ్ళిపోయే వాటి కోసం, కానీ వారు వెంట తీసుకెళ్లేది పాపం మాత్రమే.

తెలివైనవారు వదిలిపెట్టి వెళ్ళిపోయే వాటి గురించి ఆలోచించరు. కూడా వచ్చే వాటి గురించి ఆలోచిస్తారు. మరి “కూడా పట్టుకెళ్ళగలిగేవి ఏంటి?” కూడా పట్టుకెళ్ళగలిగేవి 4 ఉన్నాయి. 1) వాసనలు (ఇష్టాలు), 2) సంస్కారాలు (అలవాట్లు), 3) కర్మలు (చేతల ద్వారా, మాటల ద్వారా చేసినవి), 4) జ్ఞానం (ఆత్మకు సంబంధించినది)

‘ఇవి కూడా వస్తాయి’ అనే సంగతి అర్థమైతే ఎలాంటి వాటిని పట్టుకెళ్ళాలో మీకు తెలుస్తుంది. దాన్నిబట్టి అటువంటివి పట్టుకెళ్ళే ప్రయత్నం చేస్తారు. ఉదాహరణకి చాలామందికి మాంసం తినడం ఇష్టం. అందుకోసం ఆ జీవిని చంపి, వండి, భుజిస్తారు. సాటిజీవిని చంపడం వల్ల వచ్చిన పాపం మరల వీరు అనుభవించాల్సి వస్తుంది.

ఆ పాపం మరు జన్మలో కూడా వచ్చి ఎంత నరకం అయితే ఆ జీవికి కలిగిందో అంత నరకం వీరు అనుభవిస్తారు. సాఫీగా జరుగుతున్న జీవితంలో సడన్ గా జబ్బు రూపంలోనో, యాక్సిడెంట్ రూపంలోనో, ఏదో ఒక రకంగా భాధపడతారు. నాకేంటో ఇలా అయిపోయింది! దేవుడు నన్ను కష్టాలు పెడుతున్నాడు, నాకు ఏ పాపం తెలియదు అంటారు. వారి జీవితం అలా ఎందుకైంది? మాంసాహారం కోసం చేసిన పాపమే కదా?

అందుచేత ఎటువంటి ఇష్టాలు చేసుకోవాలి? అని తెలుసుకోవాలి. ఒకవేళ మీరు శాకాహారమే తీసుకొని పండ్లు ఎక్కువ తినేవారయితే వాటినే

ఎక్కువ ఇష్టపడతారు. ఒకవేళ మీరు మాంసాహారం తినే ఇంట్లో పుట్టినా మీకు అది నచ్చదు. అందుచేత మీకు నష్టం కలిగించే ఇష్టాలు మార్చుకోవాలి. లాభం కలిగించే ఇష్టాలు మీరు మరుజన్మ తీసుకున్నా లాభమే కలిగిస్తాయి, కూడా తెచ్చుకున్నవి జన్మ మారినా వదిలిపెట్టవు.

నిజంగా "కూడా వస్తాయా?" అనే సందేహం ఉండవచ్చు. కొంత మంది చాలా చిన్న వయస్సులోనే భగవద్గీత అప్ప చెబుతారు. ఇంకా అంత చిన్న వయసులో ఎలా అప్పజెప్తున్నాడు? అంటే అది పూర్వజన్మ నుంచి వచ్చింది.

ఇది చిన్న వయస్సు నుంచే ధ్యానం మీద ఆసక్తి చూపించే వారిని మనం చూడవచ్చు. "ఆంజనేయ స్వామి" రెండేళ్ళ వయస్సు నుంచే ధ్యానం మీద ఆసక్తి చూపించారట. రాముడు, కృష్ణుడు, శంకరాచార్యులు, వివేకానంద వారి లాంటి వారు అంత చిన్నప్పుడే ఈ మార్గంలోకి వచ్చినవారు అని పత్రిగారు చెప్తారు. ఎందుకు వచ్చారంటే గతంలోనే వీరికి దీనిపై ఆసక్తి, ఇష్టం అన్నీ ఉన్నాయి కనుక. అవే ఇష్టాలు, ఆసక్తులు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అంటారుగా?

ఇప్పుడు మీరు చేసింది ఏదీ వృధా కాదు. ఇప్పుడు మీరు చేసుకున్న అలవాట్లు, ఇష్టాలు, చూపించే ఆసక్తులు అన్నీ మరుజన్మకి వస్తాయి. "నేను ఇన్ని లక్షల మందిని ఆకర్షించగలగడానికి, ఇంత జ్ఞానాన్ని మీ అందరికీ బోధించడానికి నా గత జన్మలే కారణం. ఆ జన్మలో నేను ఎంతో కృషి చేశాను. అదంతా ఇప్పుడు నాకు ఉపయోగపడుతుంది" అని పత్రిగారు అన్నారు. అంటే అవి అన్నీ కూడా వచ్చినట్టేగా? కాబట్టి ఇప్పుడు మీరు చేసేది కూడా వస్తుంది.

"సంపాదించిన ధనము, సంపదలు, భోగాలు, రాజ్యాలు ఎన్ని సంపాదించినా అన్నీ వదిలిపెట్టేయాల్సిందే!" అందుచేత జ్ఞానానికి కొద్ది సమయం కేటాయిస్తే చాలు ఆ జ్ఞానం మీ కూడా వస్తుంది. కూడా వచ్చే దాన్ని, లాభం కలిగించే దాన్ని సంపాదించుకోవడం మానేసి, కూడా రాని వాటికి ఎంత సమయం కేటాయిస్తున్నారు? మీ శక్తియుక్తులన్నీ ఎంత వృధా

చేస్తున్నారు? వాటి కోసం ఎన్ని తప్పులు చేస్తున్నారు? నిజంగా! ఎంత తెలివి తక్కువ వాళ్ళు? కబీర్ ఈ విషయాన్నే చెప్తున్నాడు.

గాలి బుడగ లాంటి "ఈ చిన్ని జీవితం కోసం ఎన్నో సంపాదిస్తున్నారు, కానీ అన్ని వదిలిపెట్టి వెళ్ళిపోతారు, ఆలోచించు అని ఆయన చెప్పాడు. ఇంకా నాకు అది రాలేదు, ఇది సంపాదించలేదనే బాధ. వాళ్ళకి ఉందని ఏడుపు కానీ వారు కూడా పట్టుకెళ్తారా? పట్టుకు వెళ్ళని దానికి ఎన్ని ఉంటే ఏమిటి? పట్టుకెళ్ళే దాని గురించి ఆలోచించాలి. మహానుభావులు, మహాత్ములు ఏది ఊరికే చెప్పరు. దానిలోని లోతు అర్ధాన్ని మనం తెలుసుకోవాలి.

ఎంతసేపు డబ్బు సంపాదించడం, ఎంజాయ్ చేయడం. ఎన్ని కోట్ల సంవత్సరాల నుంచి సృష్టి నడుస్తుందో కొంచెం ఆలోచించండి? ఇప్పుడే కొత్త కాదు. ఈ కోట్ల సంవత్సరాల నుంచి ఎన్ని కోట్ల మంది భూమి మీదకి వచ్చి వెళ్ళిపోయారో! ఎవరైనా ఈ భూమి మీద ఉన్న ఒక్కటైన పట్టుకెళ్ళారా? బాగా సంపాదిస్తే ఏం చేస్తారు? ఎన్ని కోటలు శిధిలమైపోయాయి చెప్పండి? ఇవన్నీ మనకి ఏం చెప్తున్నాయి? "ఏదీ రాదు అన్నీ వదిలేయవలసిందే" అని చెప్తున్నాయి.

అందుచేత కూడా వచ్చే వాటిపైన దృష్టి పెట్టండి. సరైన అలవాట్లు చేసుకోండి. సరైన వాటిపైన ఇష్టం పెంచుకోండి. నాకు ఇంతకుముందు వ్యాపారం చేసి సంపాదించడం ఇష్టం, డబ్బు బాగా పెంచడం ఇష్టం. కానీ పత్రిగారి పరిచయం తర్వాత ధ్యానంలోకి వచ్చాక, కాస్త జ్ఞానం పెరిగాక ధన సంపాదన మీద ఇష్టం పోయింది, జ్ఞాన సంపాదన మీద ఇష్టం పెరిగింది. అంతకుముందు ఎంజాయ్మెంట్ మీద, ఎంటర్టైన్మెంట్ మీద ఇష్టం ఉండేది కానీ ఇప్పుడు అవేమీ లేవు. ఇప్పుడు ఎంతసేపు పుస్తకాలు చదవడం, తెలిసింది ఇతరులకి పంచడమే ఇష్టమవుతుంది.

నా ఇష్టాలు మారిపోయాయి. అందుచేత ఏవైతే మీకు లాభిస్తాయో అటువంటి ఇష్టాలు పెంచుకోవాలి, అవే కూడా వచ్చేవి. మీ దృష్టి పోయే

వాటి మీద కాదు,  కూడా పట్టుకెళ్ళగలిగే వాటి మీద పెడితే మీ భవిష్యత్ జన్మ అద్భుతంగా ఉంటుంది,  మీ భవిష్యత్తుని మీరు గొప్పగా తీర్చిదిద్దుకోవచ్చు. శాశ్వతంకాని దాని గురించి ఎక్కువగా దృష్టి పెట్టనవసరం లేదు.

భవిష్యత్తు గురించి దృష్టి పెట్టాలి. చాలా మంది ఇప్పుడు ఉన్న జన్మ గురించి రకరకాలుగా బాధపడతారు. గుర్తుపెట్టుకోండి ఇప్పుడు మీ జీవితం ఎలా ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఒకవేళ మీరు నరకం అనుభవిస్తున్నా కూడా పట్టుకెళ్ళగలిగే వాటి పైన దృష్టి పెట్టండి. మరుజన్మ అద్భుతమైన జన్మ లభిస్తుంది. కూడా పట్టుకెళ్ళగలిగే వాటిల్లో అన్నిటికంటే గొప్పది "జ్ఞానం." జ్ఞానమే సంపాదించుకోమని పత్రి గారు చెప్పారు, అదే నేనూ చెప్తున్నాను.


## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address :  www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps  Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download  చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర,  8555995217**

::9::

**"జ్ఞానానికి మించింది లేదు; భూమి మీదికి ఎవరు వచ్చినా పూర్ణజ్ఞానం సంపాదించుకునే వెళ్లాలి; జ్ఞానం సంపాదించకపోతే జన్మలు తీసుకుంటూనే ఉండాలి."**

సహజంగా జ్ఞానం మీద ఆసక్తి చూపించే వారెవరైనా 350 జన్మలు దాటితేనే వస్తారు.

అసలు జ్ఞానం అంటే ఏమిటి? జ్ఞానం గొప్పదనం ఏమిటి? జ్ఞానం పొందితే వచ్చే లాభాలు ఏమిటి?

జ్ఞానం గురించి గొప్పవాళ్ళు ఎందుకు బోధించారు? అన్నవి తెలుసుకోవాలి.

కబీర్ లాంటి మహానుభావులు చెప్పిన బోధలు గురించి తెలుసు కుందాం. చాలామంది అలాంటి గొప్ప వాళ్ళని ఆరాధించడానికి ప్రయత్నిస్తారు కానీ అంత గొప్పవాళ్ళని ఆరాధించేవారి కంటే కూడా వాళ్ళు "చెప్పింది ఆచరించేవాళ్ళు గొప్పవారు." వారి ఫోటోలకి దండలు వేసి, పాదపూజ చేసి ఆరాధించేవారు గొప్పవారు కాదు. గొప్పవాళ్ళని చూసి మొక్కడం కాదు. నువ్వు గొప్పవాడిలా ఎదగాలి అంటారు పత్రిగారు.

అందుచేత అంత గొప్పవారు చెప్పింది మనకి "ప్రామాణికం." ఎందుకంటే ప్రపంచమంతా అంతులేని దుఃఖంలో ఉంది. అందుచేత మహానుభావులంతా వారి జీవితాన్ని వెచ్చించి "ఎవరైతే జ్ఞానం పొందుతారో వారే ఈ దుఃఖంలోంచి బయటపడగలరు" అని చెప్పడం జరిగింది.

అంతటి గొప్పవారు చెప్పింది ఆచరించే శక్తి మీకు రావాలంటే తీవ్రమైన ధ్యానం చేయాలి. ధ్యానంలో ఫలితాలు ఎందుకు రావు? మార్పులు ఎందుకు రావు? సమస్యలు ఎందుకు పోవు? అందుచేత గొప్ప వాళ్ళు చెప్పింది ఆచరించే శక్తి చేసే తీవ్రసాధన ద్వారా లభిస్తుందని గుర్తుపెట్టుకోండి.

## ::10::

**"ఈ శరీరం మట్టికుండ లాంటిది, దాన్ని వెంటేసుకొని తిరుగు తున్నావు... కాలం యొక్క దెబ్బ తగిలితే పగిలి పోతుంది, చివరికి ఏది మిగలదు"** అన్నారు కబీరు.

ఆత్మ అయిన నువ్వు, నువ్వు కానీ ఈ శరీరాన్ని (మట్టి కుండని) కూడా వెంటేసుకొని తిరుగుతున్నావు. కాలం యొక్క దెబ్బ తగిలితే పగిలిపోతుంది. ఇంకేం ఉండదు! ఎవరైనా వెళ్ళిపోతే "టైం అయిపోయింది" అంటాం కదా! కబీర్ శరీరాన్ని మట్టికుండతో పోల్చాడు. నిర్ణయించుకొని వచ్చిన సమయం అయిపోతే శరీరం పని కూడ అయిపోతుంది. ఎవరూ శాశ్వతం కాదు, ఏ సమయంలో ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు, ఎంత గొప్పవారైనా శరీరం వదిలేయాల్సిందే, కాలం ఎవరిని వదిలిపెట్టదు.

డబ్బు, ఇల్లు, కార్లు, సంపదలు, బంగాళాలు, భూములు, భార్య, భర్త, సంతానం, బంధువులు అన్నీ ఉన్నాయి. కానీ ఈ శరీరం అనే మట్టికుండ పగిలిపోతే ఏమైనా ఉంటాయా? ఏదీ ఉండదు! అనే విషయాన్నే కబీర్ "కాలం యొక్క దెబ్బ తగిలితే చివరికి ఏది ఉండదు" అని చెప్తున్నాడు.

కబీర్ యొక్క ఈ చిన్న సందేశం నుంచి "నేను దేహం కాదు; నేను ఆత్మను" అనే విషయాన్ని గ్రహించాలి. పత్రీగారు పరిచయమైన తర్వాత ఆయన దగ్గర నేను తెలుసుకున్న మొట్టమొదటి సత్యం ఇదే. అప్పటినుంచి నా జీవితం మొత్తం మారిపోయింది. అంతకుముందు నేను జీవించే విధానం వేరుగా ఉండేది. అప్పుడు 'నేను దేహం' అన్నట్టుగా జీవించేవాడిని, ఈ దేహాన్ని చూసి మురిసిపోయే వాడిని, దీనికి మెరుగులు దిద్దేవాడిని.

"నేను ఆత్మ" అని తెలుసుకున్న తర్వాత ఆత్మకు లాభించేది జ్ఞానమని తెలిసుకొని ధన సంపాదన మానేసి, జ్ఞాన సంపాదన మొదలుపెట్టాను. శరీరం అనే మట్టి కుండ కరిగిపోతే భూమి మీద కూడబెట్టిన సంపాదనలు ఏవి

కూడా రావు. అదే జ్ఞానం సంపాదిస్తే ఆ జ్ఞానమే 'ఆత్మ' అయినా నా కూడా వస్తుంది. పత్రిగారు "పంచింది పెంచబడుతుంది"జ అని చెప్పడంతో 20 ఏళ్ళ నుంచి విరామం లేకుండా జ్ఞానం పెంచుకోవడం కోసం, జ్ఞానం పంచడం కోసం అలా తిరుగుతూనే ఉన్నాను. పత్రిగారు జ్ఞానం పెంచుకోవడానికి 4 పనులు చేయమన్నారు.

1) తీవ్రమైన "శ్వాస మీద ధ్యాస" ధ్యాన సాధన చేయాలి.

2) జ్ఞానవంతమైన పుస్తకాలు చదవాలి.

3) ఆత్మజ్ఞానానికి సంబంధించిన సందేశాలు వినాలి.

4) ధ్యాన మార్గంలో ఆత్మ సేవలు చేయాలి.

ఇవన్నీ కూడా మీ జ్ఞానాన్ని బాగా పెంచుతాయని చెప్పారు. అన్నిటికంటే "నువ్వు పొందిన జ్ఞానాన్ని అందరికీ పంచు. నీ జ్ఞానం బాగా పెరుగుతుంది" అన్నారు పత్రిగారు.

పత్రిగారు చెప్పినట్టు 20 ఏళ్ల నుంచి చేయడం వల్లే నిజంగానే ఎంతో కొంత జ్ఞానం పెంచుకోవడం జరిగింది. ఎవరైనా ఇలా గొప్పవారు చెప్పింది మట్టి కుండ అనే శరీరం పగిలేలోపే, కాలం అనే దెబ్బ ఈ శరీరం అనే మట్టికుండకి తగిలేలోపే చేస్తే "జ్ఞానం" పెంచుకోవచ్చు. ఏదైతే ఆత్మ అయిన మనకి లాభిస్తుందో అది సంపాదించుకున్నవారు ధీమాగా నిష్క్రమిస్తారు. ఎందుకంటే చనిపోయాక వారికి అంతా లాభమే.

చనిపోయిన తర్వాత పిల్లలు చేసే కర్మ కాండల వల్ల ఉర్ధ్వలోకాలు చేరరు. కానీ వారు భూమి మీద ఉండగా సంపాదించుకున్న జ్ఞానం బట్టే ఎవరైనా ఉర్ధ్వలోకాలు చేరుకుంటారని గుర్తుంచుకోండి. జ్ఞానం మీద శ్రద్ధ చూపిస్తే చనిపోయిన తర్వాత "కూడా వచ్చే జ్ఞానం" ఎంతో సంపాదించుకునే అవకాశం ఉంది. అలా సంపాదించుకున్న జ్ఞానం వల్లనే పైకి వెళ్ళిన తర్వాత గొప్ప గొప్ప వారి సాంగత్యం లభించి వారి నుంచి ఇంకెంతో నేర్చుకుంటారు.

ఎన్నో మెలుకువలు, సృష్టి రహస్యాలు తెలుసుకుంటారు. ఎలాంటి లోకాలకు వెళితే అలాంటి సాంగత్యం లభిస్తుంది, అలాంటివి నేర్చుకుంటారు.

మీరు ఈ భూమి మీద ఏ కులమైనా సరే, ఏ మతమైనా సరే, స్త్రీ అయినా సరే, పురుషుడైనా సరే, ఏ ప్రాంతమైన సరే అవి ఏమి సంబంధం లేని విషయాలు. అందరూ ఆత్మలే. ఆత్మలమైన మీరు 'జ్ఞానం సంపాదించు కోవడమే మీ లక్ష్యం.' ఏ మాత్రం జ్ఞానం సంపాదించుకున్న గొప్ప స్థితిని పొందుతారు. అలా జ్ఞానం సంపాదించుకున్న తర్వాత మరుజన్మ మీ ఇష్ట ప్రకారం మీకు నచ్చినట్టుగా వస్తుంది.

చూడండి మా ఇద్దరికీ ఏ లోటు లేదు. ఎందుకు వచ్చింది ఇలాంటి జన్మ అంటే? ఇంతకుముందే ఇలాంటి జ్ఞానం సంపాదించడం వల్ల ఇలాంటి జీవితం లభించింది.

అందుకే ఈ దేహం అన్నది మట్టికుండ లాంటిది. కాలం అనే దెబ్బ తగిలితే ఇది పగిలిపోతుంది. ఇక దేనికి పనిచేయదు, ఏదీ మిగలదని కబీర్ చెబుతున్నాడు. చనిపోయాక 11 రోజులు ఆత్మ అక్కడే ఉంటుంది. వారి కళ్ళముందే వారి శరీరాన్ని కాలుస్తారు. కుటుంబ సభ్యులు, బంధువులు అందరూ ఒక నాలుగు రోజులు ఏడుస్తారు తర్వాత ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటారు, అసలు పట్టించుకోరు. అందుచేత గొప్పవాళ్ళు చెప్పేవి సామాన్యమైన విషయాలు కావు.

## ::11::

కబీర్ మరో సందేశం కూడా ఇచ్చాడు...

**"తోటమాలిని చూసి మొగ్గలు అనుకుంటున్నాయి, వికసించిన పూలు ఈ రోజు కోయబడుతున్నాయి, రేపు మనవంతు వస్తుంది."**

అంటే ఈ సందేశం ద్వారా కబీర్ "ఏదీ శాశ్వతం కాదు" అని తెలియ చేశాడు. స్మశానంలోకి వెళ్ళినవారు శవాన్ని తగలబెట్టేసి అక్కడే కూర్చోరు. ఎవరు శాశ్వతం? అంతా వెళ్ళిపోయేవారే! మనం కూడా వెళ్ళిపోవాల్సిందే! అని శవం కాలినంతసేపు అనుకుంటారు. కానీ ఇంటికి వెళ్ళిన తర్వాత అంతా మామూలే!.

పూసిన పువ్వు వంతు ఇవ్వాళ వస్తే పూయాల్సిన మొగ్గ వంతు రేపు వస్తుంది అంటే ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండరు అని తెలుసుకోవాలి. మరి శాశ్వతంగా ఉండేది ఏది? అంటే ఆత్మ. దేహంతో సంపాదించుకున్న జ్ఞానమే ఆత్మ కూడా వస్తుంది.

జ్ఞానం అంటే ఉండేది ఏమిటి? ఉండనిది ఏమిటి? తెలుసుకోవడమే జ్ఞానం. కూడా వచ్చేది ఏమిటి? కూడా రానిది ఏమిటి? తెలుసుకోవడమే జ్ఞానం. ఉండేది "ఆత్మ". ఉండనిది "శరీరం". ఇది తెలిస్తే జ్ఞానమున్నట్టు లేక పోతే అజ్ఞానంలోనే ఉన్నట్టు. ఇది తెలిస్తే మీ ప్రాముఖ్యతలు మార్చుకుంటారు.

అందుచేత గుర్తు పెట్టుకోండి మొగ్గలు శాశ్వతం కానట్టే మీరు కూడా ఏమి శాశ్వతం కాదు. శాశ్వతం అనుకుంటే పప్పులో అడుగు వేసినట్టే!. కాబట్టి ఉన్నప్పుడే ఈ జ్ఞానం అంతా సంపాదించుకోండి. జ్ఞానం పొందినవారు బోధిస్తూంటారు, దానిని ఇతరులు నేర్చుకుంటారు. దానిని నేర్చుకున్నవారు తర్వాత తరాలకి అందిస్తారు. మన పై తరాల వాళ్ళు మనకి అందించినట్టు మనం మన కింద తరాల వారికి అందిస్తాం. వారు వాళ్ళ తర్వాత తరాలకి అందిస్తారు. ఇది సహజం. అందుచేత గుర్తుంచుకోండి "ఇవ్వాళ మన పెద్దల వంతు; రేపు మనవంతు" అనే కబీర్ చెప్పాడు.

::12::

**"మనస్సు పరిగెడుతూనే ఉంటుంది... పరిగెత్తే మనస్సు... అలసి స్థిరమైతే ఇంతవరకు దేనికోసమైతే పరిగెత్తిందో ఆ వస్తువు తనలోనే ఉందని అర్థం చేసుకుంటుంది."**

మానవుడు అంటే శరీరం, మనస్సు, ఆత్మ. ఈ మూడు కలిపితేనే మానవుడు. శరీరం లోపల మనస్సు, మనస్సు లోపల ఆత్మ ఉన్నాయి. ఈ శరీరం, మనస్సు గురించి అందరికీ తెలుసు కానీ ఆత్మ గురించే తెలియదు. ఆత్మ అంటే సాక్షాత్తు భగవంతుడు. పత్రిగారు "ఆత్మే పరబ్రహ్మ" అని చెప్పారు. మానవులలో ఎవరిని చూసినా ఎన్నో సమస్యలతో, రోగాలతో, కష్టాలతో, బాధలతో దుఃఖపడుతూ ఉంటారు. కొన్ని జన్మలు గడిచే సరికి "గురువులని" ఆశ్రయిస్తారు. ఆ గురువులు "నువ్వు భగవంతుడిని సాక్షాత్కరింప చేసుకో. ఆ భగవంతుడిని పొందితే సమస్త సమస్యల నుంచి నువ్వు బయటపడతావు" అని చెప్తారు.

- ఆ భగవంతుడు ఎక్కడ ఉంటాడు.
- ఆయన్ని ఎలా సాక్షాత్కరింప చేసుకోవాలి?
- ఆయన ఎక్కడ దొరుకుతాడు?

అని అటు ఇటు పరిగెడుతూ ఉంటారు. తిరుపతిలో ఉన్నాడని కొంతమంది, రామేశ్వరంలో ఉన్నాడని కొంతమంది, కాశీలో ఉన్నాడని కొంతమంది, మక్కాలో ఉన్నాడని కొంతమంది, జెరూసలేంలో ఉన్నాడని కొంతమంది.. ఆ భగవంతుడిని పొందాలని, దర్శించాలని వెళ్తూ ఉంటారు.

"వెళ్తే దుఃఖం పోయిందా?" అని అడిగితే పోలేదనే చెప్తారు. దుఃఖం ఎందుకు పోలేదు? "నువ్వు దర్శనం చేసుకున్నది భగవంతుడు అయితే నీ దుఃఖం పోతుంది." నువ్వు వెళ్ళి దర్శనం చేసుకున్నది భగవంతుడిని కాదు ఒక విగ్రహాన్ని. నువ్వు విగ్రహాన్ని దర్శనం చేసుకుంటే నీ దుఃఖం ఎలా

పోతుంది? ఇక అటు ఇటు తిరిగి అలసిపోయిన వారు పత్రి గారి లాంటి సరైన గురువుని పట్టుకుంటే ఏమని చెప్తారంటే? నువ్వు విగ్రహాన్ని దర్శనం చేసుకుంటే నీ దుఃఖం పోదు? విగ్రహం దేవుడు కాదు నాయనా! దేవుడు ఎవరు అంటే "ఆత్మ" అని చెప్తారు. నువ్వు ఆత్మని దర్శిస్తే అంటే ఆత్మ సాక్షాత్కారం పొందితే దుఃఖంలోంచి పూర్తిగా బయటపడతావు. అప్పుడు ఎన్నో జన్మల నుంచి ఎక్కడ తిరిగినా భగవంతుడు లభించకపోవడానికి కారణం ఇదా! అని అనుకుంటావు.

"భగవంతుడిని (ఆత్మని) దర్శించాలి అంటే అక్కడికి, ఇక్కడికి పరిగెత్తడం కాదు. నువ్వు ఒక చోట స్థిరంగా కూర్చో, కళ్ళు మూసుకో, 'శ్వాస మీద ధ్యాస' ఉంచు" అని స్పష్టంగా చెప్తారు పత్రిగారు. ఎప్పుడైతే ఆయన చెప్పినట్టు కళ్ళు మూసుకొని 'శ్వాస మీద ధ్యాస' పెడతామో ఈ మనస్సు అనేది స్థిరంగా ఉంటుంది. మనస్సు ఎప్పుడు రకరకాల ఆలోచనలతో ఉంటుంది.

అది కాసేపు గతంలోకి పరిగెడుతుంది. కాసేపు భవిష్యత్తులోకి పరిగెడుతుంది. అలా పరిగెడుతున్నా సరే కళ్ళు తెరవకుండా పట్టుదలతో కూర్చోని 'శ్వాస మీద ధ్యాస' పెడుతూ ఉంటే మెల్లి మెల్లిగా ఆలోచనలు తగ్గుతూ ఉంటాయి. తగ్గి తగ్గి ఒక స్థాయిలో ఆలోచనలు అన్నీ ఆగిపోతాయి. ఆలోచనలతో అలసిపోయిన మనస్సు ఆలోచనలు లేని స్థితికి వచ్చేస్తుంది. ఆలోచనారహిత స్థితికి చేరుకుంటారు. అంటే మనస్సు పనిచేయని స్థితికి చేరుకుంటారు. దేనికోసమైతే ఇన్ని జన్మల నుంచి తిరిగిందో, వెతికిందో ఆ భగవంతుడు, అంటే ఆత్మ దర్శనం లభిస్తుంది. "నేను వెతికే భగవంతుడు నాలోనే ఉన్నాడు" అని అర్థం చేసుకుంటారు.

ఈ విషయాన్నే "వీరబ్రహ్మేంద్రస్వామి" వారు

**"వెదకి వెదకి వెదకి వేసారి వేసారి**

**అచట నిచట లేడటంచు నెంచి**

**తరచి చూచి తాను తనలోన గనుగొనె**

**కాళికాంబ! హంస! కాళికాంబ!"**

అనే పద్యం ద్వారా చెప్పారు. శరీరాన్ని తిప్పేది ఎవరు? శరీరం దానంతటి అదే వెళ్ళి పోతుందా? మనస్సు చెబితేనే వెళుతుంది. ఎన్ని చోట్ల తిప్పితే ఏంటి? ఎక్కడుంటాడు? భగవంతుడు ఉన్నది "వారిలోనే." తనలోకి తాను వెళ్ళకుండా ఎన్ని దేశాలు, ఎన్ని ప్రాంతాలు తిరిగితే ఉపయోగం ఏమిటి? వారు అలసిపోవడం తప్ప ఇంకేమీ లభించదు. 'శ్వాస మీద ధ్యాస' పెట్టి ధ్యానం చేసి తనలోకి తాను వెళ్ళేంత వరకే, అంటే ఆత్మసాక్షాత్కారం పొందేంత వరకే ఎవరికైనా దుఃఖం అన్నది ఉండేది.

ఇలా ఎంతోమంది మహానుభావులు చెప్పిందే కబీర్ కూడా చెపుతున్నారు. "ఎందుకు అటూ ఇటూ పరిగెడతావ్? నువ్వు నీలోకి చూడు. ఆయన్ని పొందగలుగుతావు" అని చెప్తున్నాడు.

ఇదే విషయంలో "వేమన" గారు కూడా

**"తనలో సర్వంబుండగ**

**తనలోపల వెదుకలేక ధర వెదకెడి ఈ**

**తనువుల మోసెడి ఎద్దుల**

**మనముల దెల్పంగ వశమె మహిలోవేమ!"**

తెలియజేశారు. ఈ శరీరంలో అన్ని ఉన్నాయి. భగవంతుడు ఉంటే అన్నీ ఉన్నట్టే అని గుర్తుపెట్టుకోండి. అన్నీ శరీరంలోనే ఉంటే వెతకవలసింది శరీరంలో కానీ... మానవులు పుణ్యక్షేత్రాలన్నీ, దేశాలన్నీ తిరుగుతున్నారు. ఈ ధ్యాన జ్ఞాన మార్గంలో శ్రద్ధ చూపిస్తే ఈ జన్మనే ఆఖరి జన్మ చేసుకోవచ్చు.

"శ్రీ కృష్ణుడి" బాల్యంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. ఎంతోమంది రాక్షసులను సంహరించడం, వెన్న దొంగలించడం, చిటికెన వేలు పైన గోవర్ధన పర్వతాన్ని ఎత్తడం, చీరలు ఎత్తుకు పోవడం, గోపికలతో నాట్యం చేయడం, గోవులని కాయటం, అలాగే ఆ చిన్న వయస్సులోనే కృష్ణుడు మట్టి తిన్నాడట..అది చూసిన వాళ్ళు మీ అమ్మతో చెప్తాం అని తీసుకువెళ్ళారు.

యశోద దగ్గరికి తీసుకువెళ్ళి ఆ విషయాన్ని చెబితే తను అడిగినప్పుడు కృష్ణుడు "లేదు.. లేదు.. నేను తినలేదు" అని అన్నాడు. అయితే నోరు తెరువు అని అడిగింది. కృష్ణుడు నోరు తెరిచిన తర్వాత యశోదకి '14 భువన భాండాలు' అన్నీ కనిపించాయి. ఈ సంఘటన కృష్ణుడు గొప్పవాడు కాబట్టి ఆయనలో సమస్తం ఉంది అని చెప్పడానికి నిదర్శనం. ప్రతీ ఒక్కరిలో కూడా సమస్తము ఉంది. ఆ భగవంతుడు, ఆ పరబ్రహ్మలోనే సమస్త లోకాలు ఉన్నాయి.

ఈ శరీరంలో వెతకకుండా భూమి మీద వెతుకుతావు ఏమిటి? అని వేమన తన పద్యం ద్వారా ప్రశ్నిస్తున్నారు.

"ఆత్మ దర్శనం" పొందాలంటే "షిరిడి సాయిబాబా" 10 పాయింట్స్ చెప్పారు.

1. ముముక్షత లేదా ముక్తి పొందాలనే తీవ్రమైన కోరిక.
2. విరక్తి అంటే ఇహపర సౌఖ్యములందు విసుగు చెందుట.
3. అంతర్ముఖత లేదా లోనికి చూచుట.
4. పాప విమోచనం. 5. సరియైన నడవడిక.
6. ప్రియమైన వాటి కంటే శ్రేయస్కరమైన వాటిని పొందుట.
7. మనస్సుని, ఇంద్రియాలని స్వాధీనం చేసుకొనుట.
8. మనస్సుని పావనం చేయుట. 9. గురువు యొక్క ఆవశ్యకత.
10. భగవంతుడి కటాక్షం.

::13:::

**"ఎవరు మన శత్రువు? బయటవాడా లేకపోతే మీలో ఉన్నవాడా? బయటవాడి కంటే మీలో ఉన్నటువంటి మనస్సే అసలైన శత్రువు."**

ఆ మనస్సు వల్ల ఎన్ని ఇబ్బందులు పడుతున్నాము, ఎన్ని బాధలు పడుతున్నాము, ఎన్ని రకాల కష్టాలు వస్తున్నాయో, ఎన్ని సమస్యలకి గురి అవుతున్నారు. అందుచేత అటువంటి అంతర్ శత్రువు అయిన మనస్సుని అదుపుచేయాలి అంటే పత్రిగారు మనకు అందించినటువంటి 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం ఒక్కటే మార్గం.

'శ్వాస మీద ధ్యాస' ధ్యానాన్ని తీవ్రంగా చేసినట్లయితే అంతర్ శత్రువు అయిన మనస్సుని మీరు అదుపులో ఉంచుకోగలుగుతారు. ఈ ధ్యానంతో పాటు సాత్వికమైన శాకాహారం తీసుకున్నట్లయితే ఖచ్చితంగా మనస్సుని అదుపు చేసుకోగలుగుతారు. అంతేకాకుండా ఈ ధ్యానం విశేషంగా చేస్తే మనస్సు శుద్ధం అవుతుంది, చెడు గుణాలు తొలగిపోతాయి, పనికిరాని అలవాట్లు, చెడ్డ పనులు మానేస్తారు, చేయవలసింది చేస్తూ శాంతిగా, ప్రశాంతంగా జీవిస్తూ ఉంటారు, అందుచేత ఎవరైనా సరే మీలో ఉన్న అంతర్ శత్రువుని అంటే మనస్సుని జయించటానికి ధ్యానం విశేషంగా చేయాలి.

ఇంద్రియాలు "మనస్సు" చెప్పినట్టు చేస్తే ఎవరైనా సరే జీవితంలో నష్టపోతారు, కష్టాల పాలవుతారు. ఇంద్రియాలు రెండు రకాలు 1). ఐదు కర్మేంద్రియాలు 2). ఐదు జ్ఞానేంద్రియాలు. ఈ ఇంద్రియాలన్నీ కూడా మనస్సు ఎలా చెబితే అలా చేస్తాయి అంటే మానవుడి యొక్క ఇంద్రియాలు మనస్సు ఆధీనంలో ఉన్నాయి.

అంతా మనస్సే చేస్తుంది అనడానికి ఒక చిన్న ఉదాహరణ.. ఎవరికైనా మామిడిపిందెను చూస్తే నోరూరుతుంది. మామిడి పిందెను చూసింది కళ్ళు అయితే ఊరేది మాత్రం నోరు. ఊరే నోరు చూడలేదు, చూసే కళ్ళకి

నీరు కారదు.  చూసింది కళ్ళు, ఊరింది నోటిలో అంటే కళ్ళతో చూసింది మనస్సే, నోరు ఊరేటట్టు చేసింది మనస్సే అనే విషయం మనకి అర్థం అవుతుంది. అందుచేత ఇంద్రియాలు అన్ని మనస్సు ఆధీనంలో ఉన్నాయని అర్థం చేసుకోవాలి.

ఇంద్రియాలు మనస్సు ఆధీనంలో ఉండి అది చెప్పినట్లు చేస్తే ఎవరైనా నష్టపోతారు.  ఎందుకంటే మనస్సు రకరకాలుగా ఉంటుంది.  ఒక్కొక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది.

కొంతమందిలో చెడు మనస్సు ఉంటుంది, కొంతమందిలో దుర్మార్గపు మనస్సు ఉంటుంది, కొంతమందిలో స్వార్థపూరిత మనస్సు ఉంటుంది, కొంతమందిలో అసూయ మనస్సు ఉంటుంది,  కొంతమందిలో ద్వేష మనస్సు ఉంటుంది, కొంతమందిలో అత్యాశ మనస్సు ఉంటుంది, కొంతమందిలో రాక్షస మనస్సు ఉంటుంది, కొంతమందిలో మూర్ఖపు మనస్సు ఉంటుంది, కొంతమందిలో మూఢ మనస్సు ఉంటుంది, కొంతమందిలో కాఠిన్యమైన మనస్సు ఉంటుంది, కొంతమందిలో శాడిస్ట్ మనస్సు ఉంటుంది.  ఇలా గమనిస్తే ఒక్కొక్కరు ఒక్కో మనస్సుతో ఉంటారు, ఇలాంటి మనస్సు చేసే పనుల వల్ల కర్మలు సృష్టించుకుంటారు. మరి కష్టాలు రాకుండా ఉంటాయా? బాధలు రాకుండా ఉంటాయా? సమస్యలు లేకుండా ఉంటాయా? అంటే ఖచ్చితంగా ఉంటాయి. అందుచేత మానవుడ్ని కష్టాలకి, సమస్యలకి, బాధలకి గురి చేసేది "మనస్సే."

ఎలాంటి పనులు చేస్తే అలాంటి కష్టాలు వస్తాయి.  మీకు కష్టాలు వచ్చినా, బాధలు వచ్చినా, సమస్యలు వచ్చినా అది మీలో ఉన్న చెడు వల్లే. అందుచేత తెలివైనవారు తమలో ఉన్న చెడుని తొలగించుకునే ప్రయత్నం చేస్తారు.  మానవుడిలో చెడు లక్షణాలున్నాయి, చెడు పనులున్నాయి,  చెడు తిండ్లున్నాయి,  చెడు వ్యసనాలున్నాయి,  చెడు గుణాలున్నాయి,  చెడు అలవాట్లు

ఉన్నాయి. ఇలా ఎన్నో రకాలున్నాయి. వీటన్నింటినీ తొలగించుకునే ప్రయత్నం చేయాలి. ఇవేవి తొలగించుకోకుండా ఏదో రోగం తగ్గించుకున్నంత మాత్రాన, ఏదో కోరిక తీరినంత మాత్రాన కష్టాల్లో నుంచి బయటపడినట్లు కాదు. ఏ మానవుడైనా సరే పూర్తిగా కష్టాల్లో నుంచి బయటపడాలి అంటే తనలో ఉన్నటువంటి చెడు పూర్తిగా తొలగించుకోవాలి.

ఎవరైనా సరే తీవ్రంగా, శ్రద్ధగా ధ్యానం చేసి "శక్తి" పెంచుకోవాలి, మనస్సుని శుద్ధి చేసుకోవాలి, చెడు తొలగించుకోవాలి, పవిత్రులు కావాలి. చెడు మనస్సుని ముస్లింలు, క్రిస్టియన్లు సైతాన్ అని, హిందువులు మాయ అని అంటారు. ఇలాంటి చెడు మనస్సే ఎన్నో కష్టాలకి గురి చేస్తుంది. ధ్యానం చేసే కొద్దీ మనస్సు యొక్క ప్రభావం తగ్గుతుంది. అలా బలహీనపడిన మనస్సు మానవుడికి ఎలాంటి అపకారం చేయదు, పైగా ఉపకారమే చేస్తుంది. శత్రువులాంటి మన మనస్సు "మిత్రుడై" ఉపకారం చేస్తుంది.

ధ్యానంలో మనస్సు చంచలంగా ఉంటుంది. అలా చంచలంగా ఉన్న మనస్సుని 'శ్వాస మీద ధ్యాస' ఉంచి నిశ్చలం చేస్తే నిశ్చలమైన మనస్సు నిర్మలం అవుతుంది. మనస్సు ఎంత శుద్ధమైతే మనస్సు యొక్క ప్రభావం అంత తగ్గిపోతుంది. అశుద్ధమనస్సు చేయకూడని పనులు చేస్తుంది, శుద్ధమనస్సు మనతో చేయవలసిన పనులే చేయిస్తుంది. శుద్ధమనస్సు ఉన్నవారు చెడు చేయరు, కష్టాలు రావు. సాధన చేస్తూ ఆహార నియమాలు పాటించినవారు అంతర్ శత్రువుని జయించినవారు అవుతారు, దుఃఖం నుంచి బయటపడతారు.

## ::14::

**"ఎవరైతే మనస్సుని వశం చేసుకుంటారో వారికి ప్రపంచం అంతా శిష్యరికం చేస్తుంది"** అని కబీర్ తన సందేశంలో తెలియజేశారు. ఈ సందేశం ఎంత సత్యమైనదో పత్రిగారి జీవితాన్ని గమనిస్తే మనకు అర్థమవుతుంది. అతి తక్కువ కాలంలో ఎంతోమందిని తనవైపు ఆకర్షింపచేసుకున్నారు. ఆయనకున్నది సాధ్యం అవ్వడానికి కారణం తన మనస్సుని తాను వశం చేసుకోవడమే. మీ మనస్సుని మీరు వశం చేసుకుంటే ముందు మీ కుటుంబం మీ వశం అవుతుంది. అందుకే ప్రపంచాన్ని జయించిన వాడి కంటే మనస్సుని జయించినవాడే గొప్పవాడు అంటారు.

ధ్యానం చేయడం చాలామంది చేస్తున్నారు కానీ ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల వారు చేసిందంతా వృధా అవుతుంది. అందుచేత తమోగుణ ప్రధానమైన ఆహారం, రజోగుణ ప్రధానమైన ఆహారం తీసుకోవద్దు. రజోగుణ ప్రధానమైన ఆహారం అంటే వెల్లుల్లిపాయ, కోడిగుడ్లు, చేపలు, పుట్టగొడుగులు, మాంసం. అలాగే తమోగుణ ప్రధానమైన ఆహారం అంటే నిల్వ ఉన్న ఆహారం అంటే రాత్రిది ప్రొద్దున తినడం. ఎవరైనా సరే ఎప్పటికప్పుడు వండుకు తినాలి. వేడి వేడిగా తినడం ఎంతో సహకారము, ఉపకారం చేస్తుంది. చాలా మందికి మిగిలింది ఫ్రిజ్లో పెట్టడం అలవాటు కానీ వండి ఫ్రిజ్లో ఉంచింది ఎప్పుడు తినకూడదు, అది మీ శక్తిని హరించేస్తుంది.

ఎంత సాత్విక గుణంలోకి వచ్చినా మళ్ళీ తమెగుణంలోకి వెళ్ళి పోతారు. "మనస్సుకి మీరు బానిసవ్వడం కాదు, మనస్సు మీకు బానిస అవ్వాలి". "పాక శుద్ధి, పాత్ర శుద్ధి, పదార్థ శుద్ధి" అనేవి పాటించాలి. మేము కూడా ఎక్కడికి వెళ్ళినా ఎక్కడ భోజనం చేయము. ఆహారం విషయంలో చాలా జాగ్రత్త వహిస్తాం. అలా పాటించకపోతే ఎన్నో సంవత్సరాల నుంచి కష్టపడి సాధన చేసి సంపాదించిన శక్తి అంతా పోతుంది.

మనస్సు మారితే మనిషి మారడా? మనిషి మారితే మనిషి చేసే పనులు మారవా? ప్రవర్తన మారదా? అలవాట్లు మారవా? "ఏంటి ఇంత మార్పు?" అని చూసేవాళ్ళు ఆశ్చర్యపోతారు. అందుచేత కబీర్ చెప్పినట్టు ఎవరైతే "మనస్సుని" వశం చేసుకుంటారో వారికి ప్రపంచమంతా శిష్యరికం చేస్తుంది.

::15::

**"ప్రజలంతా చెట్టును వదిలి కొమ్మలను పట్టుకుంటున్నారు; శరీరం అనే యంత్రం పట్ల ముగ్ధులై ఉన్నారు, జీవితమంతా నిద్రపోతూ గడిపేస్తున్నారు; చివరి సమయంలో తెలివి తెచ్చుకుంటున్నారు."**

కబీరు యొక్క ఈ సందేశం చాలా అద్భుతమైన సందేశం. ఇందులో చాలా అర్థముంది. ప్రజలంతా చెట్టును వదిలి కొమ్మలను పట్టుకుంటున్నారు అంటే కాండాన్ని వదిలేసి పైనున్న కొమ్మలనే పట్టుకుంటున్నారు. మరి ఈ కాండమే లేకపోతే కొమ్మలెక్కడ నుంచి వచ్చాయండి? కొమ్మలు ఎలా వుంటాయి? ఈ కాండం మీదేగా. దీని అర్థం ప్రజలంతా మూలమైన, అసలైన ఆత్మను వదిలి శరీరాన్ని పట్టకుంటున్నారు. ఆత్మ లేకపోతే శరీరం ఎక్కడుంది? కొమ్మలకి ఆధారం కాండం ఎలాగో శరీరానికి ఆధారం ఆత్మ.

కాండాన్ని నరికేస్తే కొమ్మలన్నీ పోతాయి. కొన్ని కొమ్మలు నరికినా కాండముంటే చెట్టుకి ఏమి అవ్వదు అలాగే ఆత్మ లేకపోతే శరీరం శవం అయిపోతుంది. కళ్ళు చూడలేవు, చెవులు వినలేవు, ముక్కు వాసన చూడలేదు, నోరు మాట్లాడలేదు, చేతులు కాళ్ళు పనిచేయవు. కానీ ఆత్మ ఉంటే కనుక ఈ శరీరంలో ఉన్నటువంటి ఏ అవయవానికి లోపం ఏర్పడినా శరీరం పనిచేస్తూనే ఉంటుంది. కాండం ఉంటే కొన్ని కొమ్మలు లేకపోయినా ఆ వృక్షానికి ఇబ్బంది ఉండదు, ఇది అంతే.

**"కొమ్మలకి కాండం ఎలా ఆధారమో! శరీరానికి ఇంద్రియాలకి "ఆత్మ" అలా ఆధారం".** మరి అంత వృక్షానికి ఆధారమైన కాండాన్ని పట్టించుకోకుండా కొమ్మల్ని పట్టించుకుంటున్నారు, కాండాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అంటే ఇంత గొప్పదైన, మూలమైన, ఆధారమైన ఆత్మను పట్టించుకోకుండా మానవులు శరీరాన్ని, ఇంద్రియాలని పట్టించుకుంటున్నారు. ఎంత అద్భుతంగా చెప్పారు కబీర్.

కావాలంటే మీరు చూడండి ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకునేదాకా మీరు ఎన్నో పనులు చేస్తున్నారు. మీరెన్ని పనులు చేసినా ఈ దేహం కోసమే చేస్తున్నారు. ఈ దేహానికి మూలమైన ఆత్మ కోసం ఏం చేస్తున్నారు అని ప్రశ్నించుకుంటే? ఏమీ లేదు! అనే సమాధానం వస్తుంది. ఈ ఉపమానం కబీరు ఎంత అద్భుతంగా చెప్పారు. ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారు. 70 సంవత్సరాలు బ్రతకనివ్వండి, 80 సంవత్సరాలు బ్రతకనివ్వండి లేకపోతే 90 సంవత్సరాలు బ్రతకనివ్వండి. "శరీరంకోసమే" పాటుపడుతున్నారు.

డబ్బు సంపాదిస్తున్నారు, ఆ డబ్బుతో శరీరాన్ని సుఖపెట్టడం కోసం మంచి ఇల్లు కడుతున్నారు, ఆ ఇంట్లో ఏసీలు, డెకరేషన్స్ ఎన్నో సౌకర్యాలు సమకూర్చుకుంటున్నారు. శరీరం సుఖంగా తిరగడానికి బైక్లు, కార్లు కొనుక్కుంటున్నారు. కాలక్షేపం కోసం సెల్‌లు, టీవీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ శరీరాన్ని తృప్తి పరచడం కోసం మూడు పూటలా ఎన్నో రకాల పానీయాలు, మధురమైన పదార్థాలు, షడ్రసోపేతమైన భోజనాలు క్రమం తప్పకుండా టైం ప్రకారం పెడుతున్నారు.

శరీరం చిక్కిపోకుండా పుష్టిగా ఉండడానికి ఎంతో కష్టపడుతున్నారు, శరీరం చిక్కిపోతుంటే బెంగ పెట్టుకుంటారు. ఆ శరీరానికి ఏమైనా రోగం వస్తే విలవిలలాడిపోతారు. ఆ డాక్టర్ దగ్గరికి, ఈ డాక్టర్ దగ్గరికి వెళ్తారు. ఆ స్వామీజీ దగ్గరికి, ఈ గురువు దగ్గరికి వెళ్తారు, వాళ్ళ కాళ్ళ మీద పడతారు. నా శరీరానికి రోగం వచ్చింది, భరించలేక పోతున్నాను, ఏదో రకంగా మీరే నయం చేయాలని సంపాదించిన డబ్బంతా రోగాలకి ఖర్చు పెడతారు.

ఆహ్లాదం కోసం టీవీలు చూపిస్తారు, ఎన్నెన్నో సుందరమైన ప్రదేశాలకి తీసుకెళ్తారు, సినిమాలు చూపిస్తారు. అలా ఉదయం నుంచి రాత్రి పడుకునే దాకా శరీరం కోసం కృషి చేస్తున్నారు? పడుకునేటప్పుడు కూడా ఇంత లావు పరుపు వేస్తారు, ఏసీలు పెడతారు, ఇవన్నీ శరీరం సుఖపడటం కోసమే.

ఈ శరీరానికి పిల్లలు కూడా పుడతారు. ఆ పిల్లల శరీరం కూడా సుఖపడడానికి ఎన్ని తిప్పలు పడతారో? మరి ఇన్ని పాట్లు పడుతున్నారే ఈ శరీరం ఉంది అంటే దీనికి కారణం ఎవరు? 'ఆత్మ'. మరి 'ఆత్మ' కోసం ఏం చేస్తున్నారు? ఏం చేస్తున్నారు అంటే ఏమీ చేయటం లేదు. ఎందుకు చేయటం లేదు అంటే ఏదో మీరు భీమవరం వచ్చినప్పుడు ఆత్మ అన్నది వినపడుతుంది. బయటికి వెళ్ళగానే మళ్ళా ఆత్మ గుర్తుకు రాదు.

ఆత్మ లేకపోతే శరీరమే లేదండి. గుర్తుపెట్టుకోండి నా కొడుకు, నా కూతురు అంటూ ఉంటారు కదా? మీరనుకునే కొడుకు, కూతురు శరీరాలు మీ గర్భంలో తయారయ్యాయి. ఆ తల్లి తయారు చేసిన శరీరాల్లో ఆత్మ గనుక వచ్చి తల్లి గర్భంలో తయారయ్యే ఆ శిశువులో ప్రవేశించకపోతే నవమాసాలు నిండి ప్రసవించిన తర్వాత ఆ శిశువు మృత శిశువు అవుతుంది కానీ జీవమున్న శిశువు అవ్వదు.

అలా కొంతమంది ప్రసవిస్తూ ఉంటారు, ఎక్కడో అలా జరుగుతుంది. పుట్టగానే శవం. ఎందుకు పుట్టగానే శవం అయిపోయింది? అంటే ఆత్మ ఆ శరీరంలో ప్రవేశించలేదు. దీన్ని బట్టి మీరు అర్థం చేసుకోవాలి శరీరానికి మూలం ఆత్మ, ఆత్మ లేకపోతే శరీరం లేదు అని. వెంటనే ఈ శరీరాన్ని తీసుకెళ్ళి కప్పెట్టడం చేస్తారు. మృత శిశువుని ఏం చేస్తారు? ఇంట్లో ఉంచుతారా? నా కొడుకు నా కొడుకంటూ ఉంచుకుంటారా? నా కూతురనుకుంటూ ఉంచుకుంటారా? మరి ఎందుకు కప్పెట్టేస్తారు?

మీ కొడుకే! కాని దానికి విలువ ఎక్కడి నుంచి వచ్చింది? 'ఆత్మ' వల్ల వచ్చింది. 'ఆత్మ' వల్ల అంత విలువ వచ్చిందే, నా కొడుకు నా కొడుకు అంటూ మురిసిపోతున్నారే, మీ సరదాలు తీర్చుకుంటున్నారే, ఇన్ని చేస్తున్నారే. దానికి కారణం ఆత్మ అన్న విషయం అర్థం చేసుకోగలుగుతున్నారా? అది అర్థం కాకపోవడమే "అజ్ఞానం". గుర్తుపెట్టుకోండి అలాంటి అజ్ఞానంలో ఉన్న

వారు ఆత్మను పట్టించుకోరు. గమనిస్తే ఎంతసేపు జీవంలేని శరీరానికే ప్రాముఖ్యం ఇస్తారు. కానీ ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వరు. ఆ ఆత్మ శరీరంలో ప్రవేశించాక జీవుడవుతుంది. ఆ జీవం ఉండబట్టి జీవించి ఉంటారు.

మీరైనా, ఎవరైనా సరే ఆ జీవుడు లేకపోతే అది శవమే. ప్రజలంతా చెట్టును వదిలి అంటే కాండాన్ని వదిలి కొమ్మలను పట్టుకుంటున్నారు అన్నారు కబీరు. అందరూ కూడా "ఆత్మను" వదిలేశారు, శరీరాన్నే పట్టుకుంటున్నారు. ఎంత విచిత్రం చూడండి! కొద్దిపాటి బుద్ధి ఉన్నవాడైతే కొంతైనా ఆత్మకి ప్రాముఖ్యం ఇస్తారు. జీవితమంతా కష్టపడి సంపాదించే డబ్బు శరీరానికే లాభిస్తుంది కానీ ఆత్మకు ఏమీ లాభించదు. గుర్తుపెట్టుకోండి మీరు కొద్దిగా కష్టపడి సంపాదించే జ్ఞానమే ఆత్మకు లాభిస్తుంది.

ఇప్పుడు చెప్పండి ఆత్మ చాలా ముఖ్యమైనది? కాదా? ఆత్మ లేకపోతే శరీరం ఏమవుతుంది? శవమేగా. నేనూ అదే అంటున్నా 30 రోజుల్లో 3 రోజులు ఆత్మని పట్టించుకోండి. ఆత్మకి ప్రాముఖ్యం ఇవ్వమంటున్నా అంటే ఏం చేయాలి? భీమవరం రావాలి, 27 రోజులు దేహాన్ని బాగా సుఖపెట్టండి, బాగా మేపండి. పర్వాలేదు మూడుపూటలు కాకపోతే ఐదు పూటలు తినండి.

ఐదు పూటలేంటి? నాకు తెలుసు కొంతమంది మంచం పక్కన డబ్బా పెట్టుకుంటారు. ఒకటేంటి? రెండు, మూడు ఉంటాయి. ఖాళీ దొరికినప్పుడల్లా వేస్తూ ఉంటారు. బొజ్జెంత వచ్చినా సరే! వేసేస్తూ ఉంటారు, తిని తిని ఇంత లావు అయిపోతారు. కష్టపడుతూ నడుస్తారు కానీ తిండి ఆపరు, ఆయాస పడిపోతారు. అమ్మోయ్ బాబోయ్ అంటూ ఆ శరీరాన్ని మోయలేక కాళ్ళు ఇబ్బంది పడుతూ ఉంటాయి. తిండి తగ్గించరే? శరీరం కోసం ఎంత ప్రాముఖ్యం ఇస్తున్నారు?

కానీ మూడు రోజులైనా అంత ముఖ్యమైన ఆత్మకి కేటాయించ మంటున్నా. మరి ఏం చేయాలి? భీమవరం రావాలి. కానీ అంతా శరీరాన్నే

పట్టు కుంటున్నారు. 20 ఏళ్ల క్రితం పత్రిగారు పరిచయం కాకముందు నా పరిస్థితి అదే. ఆత్మ అంటే ఏంటో తెలియదు. ఆత్మ గురించి ఏం చేయాలో తెలియదు. పత్రిగారి వల్లే ఇవన్నీ తెలుసుకోగలిగాను.

మహాత్ములు అద్భుతంగా చెప్తున్నారు, ఇంకా మేలుకోకపోతే ఎలాగా? ఇప్పుడు మీరంతా మేలుకొని ఉన్నట్టా? నిద్రపోతున్నట్టా? ఇప్పుడు నిద్రపోయే వాడికి చెప్పినా అర్థం కాదు, ఆచరించరు. అలాగే మీరు మేలుకొనే ఉన్నా అంటారు. మీకు ఆత్మ గురించి చెపితే మీకు అర్థం కాలేదు అనుకోండి, ఆచరించకపోతే మిమ్మల్ని ఏమనాలి? నిద్రపోతున్నట్టా? మేల్కొని ఉన్నట్టా? అంటే నిద్రపోతునట్టేగా? అందుకే కబీరు అంటున్నారు నిద్రపోకండి, మేలుకోండి అని.

స్వామి వివేకానంద అంటారు కదా "ఎరైస్; ఏవేక్ అంటే మేలుకో" అని. ఆయన ఎందుకన్నాడు ఆ మాటలు? నిద్రపోతున్నాము కాబట్టి. ఎంట్రా బాబు ఇంకా నిద్రపోతావు? అని హెచ్చరించారు.

అర్థం చేసుకోండి, ఎవరు మేల్కొని ఉన్నట్టు? అంటే? ప్రతి నెల భీమవరం వస్తే గనుక వారు మేల్కొని ఉన్నట్టు. నాకు అర్థం అవుతుంది ఎవరైనా రాలేదనుకోండి హాయిగా పడుకున్నారు అన్నమాట. ఏం చేస్తారు? అర్థం కాలేదు. శరీరం గురించే ఆలోచిస్తారు, శరీరం మీదే దృష్టి పెడతారు.


అది నా బాధ్యత అండి, ఇది నా బాధ్యత అండి, ఇది తప్పదండి, ఆ సమస్య అండి అంటారు. మరి ఆత్మని ఏం చేస్తారు? దాన్ని గాలికి వదిలేసారు.

పత్రిగారు రాకముందు నేను, మేడం ఎప్పుడూ నిద్రపోయేవాళ్ళము. పత్రిగారు వచ్చిన తర్వాత నిద్ర వదిలేసాము, ఎప్పుడు మేలుకొనే ఉంటున్నాం. మాకు "ఆత్మ భజన" తప్ప ఇంకో భజన లేదు. ఏం కష్టపడినా, ఏం ఖర్చుపెట్టినా ఆత్మ లాభం తప్ప ఇంకో లాభం చూసుకోము. డబ్బు అవ్వొచ్చు, సమయం

అవ్వొచ్చు, జ్ఞానం అవ్వొచ్చు ఏదైనా సరే ఎంత ఖర్చుపెట్టినా ఆత్మకే ఖర్చు పెడతాం.

దేహానికి లీస్ట్ ప్రయారిటీ, “ఆత్మ”కి “టాప్ ప్రయారిటీ” ఇస్తున్నాం. దేహానికి లీస్ట్ ప్రయారిటీ ఇచ్చి ఆత్మకు టాప్ ప్రయారిటీ ఇచ్చినవాడు ఎప్పుడు మేల్కొని ఉన్నట్టే లెక్క. కబీర్ మహాశయుడు అదే చెప్తున్నారు. మానవులు శరీరం అనే యంత్రం పట్ల ముగ్ధులై ఉన్నారు, మురిసిపోతున్నారు. శరీరం అద్దం ముందు పెట్టి ఆడవాళ్లయితే ఒక గంట, మగవాళ్లయితే ఒక అరగంట ఎంత డెకరేషన్ చేస్తారండి, ఎన్ని అద్దుతూ ఉంటారు, ఎన్ని మ్యాచింగ్స్ కడతారు.

కానీ చివరి సమయంలో తెలుసుకుంటారు. కానీ ప్రయోజనం ఏముంది? అంతా అయిపోతుంది. అందుకే కబీర్, మేలుకో! అంటున్నారు. చెట్టుకి ప్రాముఖ్యం ఇమ్మంటున్నారు.



## ::16::

**"ఎవరి నాలుకైతే వారి వశంలో ఉంటుందో వారికి ప్రపంచం వశం అవుతుంది, లేకపోతే అవ లక్షణాలు ఉత్పన్నమవుతాయి"**

కబీర్ చెప్పిన ఈ సందేశం కూడా చాలా ముఖ్యమైన సందేశం. ఎందుకంటే నాలుక వశంలో ఉండడం అంటే రెండు రకాలు.. ఒకటి మాటలు, రెండు రుచితో కూడిన ఆహారం. ఈ రెండింటిని అదుపు చేయాలంటే నాలుకని అదుపు చేయాలి. మీ వశంలో ఉండాలి. ఈ రెండు అంటే "నాలుక" అదుపులో లేక లోకంలో మానవులు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.

మొట్టమొదట "నాలుక" నుంచి వచ్చే మాట. పత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు, "నీ నోటి మాటే నీ నుదుటి రాత" అన్నారు. ఎందుచేతంటే మీ నోటి నుంచి వెలువడిన ప్రతి మాట ఒక కర్మగా తయారై మన ఖాతాలో వ్రాయబడుతుంది. దాని ఫలితం మళ్ళీ మీరు అనుభవించాల్సి వస్తుంది. అందుకే అంటారు "కాలు జారినా వెనక్కి తీసుకోవచ్చు – నోరు జారితే వెనక్కి తీసుకోలేరు అంటారు". నోరు జారకూడదు అంటే మీ వంశంలో ఉండాలి. నోరు ఉంది కదా అని ఎవరిని పడితే వాళ్ళని విమర్శించి, ఎవరిని పడితే వాళ్ళని తిడుతూ, ఎవరిని పడితే వారిని అవమానిస్తూ, కించపరిచే మాటలు మాట్లాడితే ఇవన్నీ నష్టం కలిగిస్తాయి. ఇవి మాట్లాడే వాళ్ళకి తెలియదు, మీకు ఇష్టం లేని వాళ్ళు ఉండొచ్చు, ద్వేషించే వాళ్ళు ఉండొచ్చు నీకు నచ్చని వాళ్ళు ఉండొచ్చు. ఎవరైనా సరే నోరు అదుపులో ఉండాలంటారు.

ఎందుచేతనంటే కబీర్ ఇంకో మాట కూడా చెప్పారు. "నోటి నుంచి వచ్చేటప్పుడు తిట్టు ఒకటిగానే ఉంటుందట, బదులుకి బదులు చెప్పినప్పుడు అది అనేకం అవుతుంది, కానీ బదులు చెప్పకపోతే అది ఒక్కటిగానే ఉంటుందట."

మా మేడం చాలా సార్లు చెప్తారు. "తిట్టుకు తోబుట్టువును పుట్టించ వద్దు" అని. తోబుట్టువు పుట్టకూడదు అంటే తిట్టినప్పుడు దానికి "సమాధానం" చెప్పకూడదు, "మౌనంగా ఊరుకోవడమే." తిట్టి తిట్టి వాళ్ళే నోరు మూసుకొని ఊరుకుంటారు. ఎంతసేపు తిడతారు? ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సింది "మీ

మాట కూడా కర్మకిందే లెక్కించ బడుతుంది." భగవంతుడు మాట్లాడే శక్తిని ఇచ్చింది అందరినీ బూతులు తిట్టడానికి కాదు, నోటిని దుర్వినియోగం చేయడానికి కాదు.

నేను చాలామంది ముసలి వాళ్ళని చూశాను. వారి మాటల్లో స్పష్టత ఉండదు, వాళ్ళేమి మాట్లాడుతున్నారో అర్థం కాదు. మరి వారు ఇంకా బ్రతికే ఉన్నారు, కానీ మాట స్పష్టత కోల్పోయారు, వారికి మాట్లాడే శక్తి తగ్గిపోయింది. దానికి ముఖ్య కారణం వాళ్లు ఆ మాటని అతిగా ఉపయోగించడమే. కొంతమందిని దగ్గర వాళ్ళని కూడా ఇంకా బాగా గమనించాను. ఓ వాగుతూనే ఉంటారు. విమర్శిస్తూనే ఉంటారు. అక్కర లేని జోకులన్నీ వేస్తూ ఉంటారు, అదేదో గొప్ప అనుకుంటారు. అలాగా ఉపయోగించిన వాళ్ళను చూశాను. భవిష్యత్తులో జబ్బు పడి "మాటే" కోల్పోయారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? మాట ఎందుకు కోల్పోయారు? మాటని దుర్వినియోగం చేశాడు, ఇలా చాలా మందిని చూశాను.

అందుకే కబీర్ అంటున్నారు.. ఎవరైనా తిట్టినా బదులు చెప్పకు. ఎలాగండి అంటారు? మీ దగ్గర ఆ శక్తి ఉంటే ఇది సాధ్యమవుతుంది. ఆ శక్తి లేకపోతే మీరే నష్టపోతారు. శక్తి సంపాదించడానికి మనం ధ్యానం చేస్తున్నాము. ఉత్తినే చేయడం లేదు. దేనినైనా అదుపు చేసే శక్తి "మీ శక్తి" పెరిగినప్పుడు వస్తుంది. నీకు ఏది అదుపులో లేదంటే మీ దగ్గర అసలు శక్తే లేదన్న మాట. నీ జీవితం భ్రష్టు పట్టిపోతుంది. పత్రిగారు "నీ నోటి మాట– నీ నుదుటి రాత" అన్నారు. ఇందులో ఎంత అర్థం ఉందండి, మన రాతను బట్టి మన జీవితం ఆధారపడి ఉంది, అలాంటి రాత ఎందుకు రాసుకోవాలి?

రాజకీయాల్లో నోటిని అధికంగా ఉపయోగిస్తారు. వాళ్ళ భవిష్యత్తు చూడండి, ఎంత విరుద్ధంగా ఉంటుందో! మీ ఎదురుగుండా జరుగుతున్న వాటిని గమనిస్తే అర్థమవుతుంది. దాని నుంచి గ్రహించాలి, అర్థం చేసుకోవాలి, మీ ప్రవర్తన మార్చుకోవాలి. లేకపోతే నష్టపోయేది ఎవరు? మీరే నష్టపోతారు. పెద్దలు ఎందుకు చెప్తున్నారు? కబీర్ చెప్పిన దాంట్లో ఎంత అర్థం ఉందండి. మీ

నాలుక మీ అదుపులో ఉంటే అంతా మీ అదుపులో ఉన్నట్టే, ప్రపంచమే నీ అదుపులో ఉంటుంది అన్నారు. ఆయన మీ నాలుక మీ అదుపులో ఉండాలంటే మీరు ఎక్కువ మౌనం పాటించే అలవాటు చేసుకోవాలి, తప్పనిసరి అయితే మాట్లాడాలి. ఎక్కువ మాట్లాడిన వాడు గొప్పోడు కాదు. తక్కువగా మాట్లాడగలిగిన వాడే గొప్పవాడు. అందుచేత ధ్యానం ద్వారా శక్తి పెంచుకోవడం, ఆ శక్తి పెరిగే కొద్దీ అన్నింటిని అదుపు చేసుకుంటారు. అవన్నీ మీ భవిష్యత్తు జీవితాన్ని తీర్చిదిద్దుతాయి.

అలాగే "నాలుక అదుపులో ఉండడం" అంటే "రుచిని" కూడా అదుపులో ఉంచుకోవాలి. రుచికి బానిస అయితే జీవితమంతా దుఃఖమే. లోకంలో ఎక్కువ శాతం మానవులు మాంసాహారానికి అలవాటు పడ్డారు. రుచిగా ఉంటుందని తింటారు. వీళ్ళకి అది చూస్తేనే నోరు ఊరిపోతుంది. ఈ మధ్య యూట్యూబ్ లో చూస్తున్నాను. శాకాహార వంటలు ఎక్కడ కనబడటంలేదు. అందరూ మాంసాహారం వండేవాళ్ళే. కావాలంటే ఏ ఊరైన వెళ్ళండి "ప్యూర్ వెజిటేరియన్" హోటల్ దొరుకుతుందేమో చూడండి, ఎక్కడా దొరకదు. శాకాహార హోటల్ పెట్టాలంటే నెల తిరగకుండా మూసేయాలంటాడు. ఏం చేస్తాడు? పెడితే మాంసాహారం పెడతారు. లేకపోతే మానేస్తారు, అలా ఉంది పరిస్థితి. శాకాహార హోటల్స్ కావాలంటే బెంగుళూరు, కర్ణాటక వెళ్ళాలి. చాలా రోజుల క్రితం శాకాహారం హోటల్ కోసం నేను చెన్నైలో చాలా తిరిగాను, హైదరాబాదులో కూడా కష్టమే. ఏంటి అలా అయిపోయింది అంటే? "రుచి." నీకేం తెలుసు? మళ్ళీ ఇలా మాట్లాడుతారు. "పలావ్ తినకుండా పప్పన్నం తింటావా?" అంటూ ఆక్షేపిస్తారు.

ఇప్పుడు ఎలాంటి పరిస్థితి వచ్చింది అంటే? ఎవరికైనా ఒక చింతకాయ గాని, మామిడికాయ గాని చూస్తే నోరు ఊరుతుంది కానీ ఇప్పుడు రోడ్డు మీద కోడి వెళ్తున్నా నోరు ఊరిపోతుంది. అబ్బా! కోడిని చూస్తే నోరు ఊరడం ఏంటి? ఇలా అయిపోయింది పరిస్థితి. అందుకే కబీర్ ఏమన్నారంటే? నాలుకను అదుపులో ఉంచుకున్న వాడు ప్రపంచాన్ని అదుపులో ఉంచుకున్నవాడు. ఏ

ఇంటికైనా బుద్ధుడు అంత గొప్పవాడు వస్తే రకరకాల పదార్థాలు, పిండి వంటలు అవి తీసుకొచ్చి పెడతారు. ఎన్ని తీసుకొచ్చి అక్కడ పెట్టినా ఆయన వాటి వంక చూసేవారు కాదట! కడుపు వంక చూస్తాడట! మరి మీరు కడుపు వంక చూస్తారో? పదార్థాల వంక చూస్తారో? ఒకసారి ఆలోచించండి.

నాలుక అదుపు చేసుకోకపోతే, మాంసాహారం తింటే అది వండడానికి కారణమైనటువంటి జంతువులు, పక్షుల హింసకి వీడు కారణ మవుతాడు. దాని ఫలితం మళ్ళీ వీడు అనుభవించాలి. అది చాలా నరకమే. అందుచేత చాలా అద్భుతమైన సందేశమిది. మన మాటని, మన నోటిని రెండు అదుపులో ఉంచుకుందాము. వీటిని అదుపు చేసుకునే శక్తి మన దగ్గర వుండాలి. దానికోసమే ధ్యానం, ఇవన్నీ ధ్యానంలో లాభాలే. రోగం తగ్గడం ఒక్కటే కాదు, అనుభవాలు ఒక్కటే కాదు, ఇవన్నీ లాభాలే. గొప్పవాళ్ళు ఏం చెప్పినా మనందరి లాభాల కోసమే చెప్తారు. వారు చెప్పే విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి.

కబీరు ఇంకొక సందేశం చెప్పారు.

**"ఎలాంటి భోజనం తింటే అలాంటి మనస్సు తయారవుతుంది, ఎలాంటి నీరు త్రాగితే అలాంటి వాణి తయారవుతుంది."**

అందుచేత మనం తీసుకునే ఆహారం, నీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆహారము అంటే నోట్లో వేసే ప్రతిదీ ఆహారం కాదు. సాత్వికమైన శాకాహారం. పత్రిగారు పదే పదే చెప్తారు. మనం అంతా ఆ పనే చేస్తున్నాము. ఆయన నీ నోరు నీ అదుపులో ఉండాలంటే శాకాహారంలో వెల్లుల్లిపాయ కూడా వద్దు అన్నారు.

# తేటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
40) మానవునిలోని చెడు -రూ.70/-
41) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
42) కబీరు సందేశాలు-1 -రూ.70/-
43) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
44) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
45) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
46) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
47) అతీంద్రియ శక్తులు - రూ.60/-
48) ఆలోచించండి - రూ.60/-
49) నిర్వాణ మార్గం - రూ.60/-
50) ధ్యానులకు సూచనలు - రూ.60/-
51) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
52) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
53) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
54) సంకల్పమంటే? - రూ.50/-
55) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
56) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
57) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
58) అరిహంత్ - రూ.50/-
59) మూడురకాల జీవితాలు -రూ.40/-
60) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
61) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
62) బ్రహ్మం అంటే? -రూ.40/-
63) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం-రూ.40/-
64) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
65) మహాత్ముల సందేశాలు - రూ.40/-
66) సత్యం - రూ.40/-
67) చక్రాలు - రూ.40/-
68) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
69) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
70) మౌన ధ్యానం - రూ.40/-
71) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
72) శాకాహారమే మానవాహారం - రూ.15/-
73) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



"దానం చేయడం వల్ల ధనం ఏమీ తగ్గిపోదు.  నదిలో నీరు ఎంత వాడినా ప్రవహిస్తూనే ఉంటుంది అందుచేత స్వయంగా దానం చేసి చూడు."

"వజ్రాలు రాశులుగా లభించవు. హంసలు కూడా వరుసలుగా ఉండవు.  సింహాలు కూడా గుంపులుగా ఉండవు.  అలాగే సాధు పురుషులు అంటే జ్ఞానులు కూడా గుంపులుగా తిరగరు."

"చెడు పనులు చేసి సుఖాన్ని కోరుకుంటే అది ఎలా వస్తుంది? మర్రి చెట్టు విత్తనం విత్తితే మామిడి పండ్లు ఎలా లభిస్తాయి?"

"రాయిని పూజిస్తేనే భగవంతుడు లభించేటట్లు అయితే... అన్నిటికంటే పెద్ద రాయి అయిన ఆ పర్వతాన్ని పూజిస్తాను! అంతకంటే తిరగలిని పూజిస్తే కనీసం రొట్టెలు చేసుకునే పిండైనా లభిస్తుంది."

"సద్గురువు సత్యాసత్యాల భేదాన్ని చెప్పేవాడు; అది తెలుసుకున్న శిష్యుడే ధన్యుడు; అతని భాగ్యమే భాగ్యము."

"ఈ చిన్ని జీవితం కోసం ఏం సంపాదిస్తున్నావు? ఏమి సంగ్రహం చేస్తున్నావు? ప్రజలందరూ శరీరం, ఇల్లు, సంపద, రాజ్యం వదిలిపెట్టి వెళ్ళిపోతూనే ఉన్నారు."

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

రూ.70/-